


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 87 | శనివారం 28 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## తమిళనాడులో సీట్ల పంపకాలపై అన్నామలై అసంతృప్తి...





## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

**25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా**
**మేడ్చెల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా**
**శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన**

2లో

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు.



## జై శ్రీరామ్

## కమనీయం..సీతారామ కళ్యాణం

శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతా రాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి.



**మిథిలా మండపంలో కన్నుల పడువగా కళ్యాణోత్సవం**
**పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు**
**రామనామంతో మార్మోగిన భద్రాద్రి..భారీగా హాజరైన ప్రజలు**
**పలువురు మంత్రులు, ప్రముఖుల రాకల**

2లో

## కాంట్రాక్టర్‌పై రెచ్చిపోయిన భూపాలపల్లి కలెక్టరేట్ ఉద్యోగి..

2లో



భూపాలపల్లి కలెక్టరేట్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. ఓ కాంట్రాక్టర్‌పై కలెక్టరేట్ ఉద్యోగి దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అడిగేందుకు కలెక్టర్ కార్యాలయానికి కాంట్రాక్టర్ వీరేందర్ వెళ్లాడు. అసిస్టెంట్ పే అకౌంట్ ఆఫీసర్ (ఏపీఏవో) ఫణి భూషణ కశ్యప్‌ను కలిసి తన గోడు వెల్లబోసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నానని పెండింగ్ బిల్లులు ఇప్పించాలని కోరాడు.

## శోభాయాత్ర వేళ.. సీపీ వార్నింగ్


నగరంలో జరిగే శ్రీరాముడి శోభాయాత్రకు పోలీస్ శాఖ వైపు నుంచి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ తెలిపారు.



2లో

## మిషన్ కర్మయోగిలో ఆంధ్రప్రదేశ్ భేష్

దేశవ్యాప్తంగా అమలవుతున్న మిషన్ కర్మయోగి (వీఱంంఱశీఅ ఖఱతీఎఱఎశీస్త్రఱ)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయస్థాయిలో ఆదర్శంగా నిలవడం గర్వకారణంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు (జవీ జష్ట్రఱఅ‌ఎతీఱఎఱఎబ చీఱఅ‌ఎబ) అన్నారు. సాంకేతికత ఆధారిత శిక్షణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు మెరుగుపడుతోందని.. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని ప్రశంసించారు. ఐజీఓటీ (×త్‌వస్త్రతీఞవఎ +శీజవతీఅవఎవత్‌ ూఅశ్రీఱఅవ ఎతీఱఅఱఅస్త్ర)లో ఏపీ తరపున కోటికిపైగా కోర్సులు పూర్తి చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కర్మయోగి భారత్ చేసిన ట్వీట్‌ను ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు రీట్వీట్ చేశారు. ఈ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మరో ముఖ్యమైన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఏప్రిల్ 2 నుంచి 8 వరకు 'సాధన సప్తాహ' జాతీయ లెర్నింగ్ వీక్‌ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వారం రోజులపాటు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు చురుకుగా పాల్గొని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



2లో

## తరుణీ తరుణం



**రాష్ట్రంలో కొత్త, మహిళా నాయకత్వం పెరిగే సూచన**
**నియోజకవర్గాల పునర్విభజన, 33 శాతం కోటా కారణం**
**రాష్ట్ర అసెంబ్లీలో 60 మంది అతివలకు అవకాశం**
**ఇప్పటికే రాజకీయాల్లో ఉన్న వారికి అదృష్టమే**
**కొత్తగా రావాలని అనుకునే వారికి సువర్ణావకాశం**

2లో

## మ్యూల్ ఖాతాలతో రూ.138 కోట్లు స్వాహా

**బ్యాంక్ మేనేజర్ సహా 13 మంది అరెస్టు**
**ఇన్‌స్టాగ్రామ్ ద్వారా చైనా ముఠాకు ఖాతాల వివరాలు**
**అకౌంట్ ఇస్తే రూ.30వేలు, లావాదేవీకి 4శాతం కమీషన్**

2లో



## జాతీయ రాజకీయాల్లో రేవంత్‌రెడ్డి జోరు



2లో

**పలు రాష్ట్రాల స్టార్ క్యాంపెయినర్‌గా ఎంపిక**



## అమరావతిపై మీ స్టాండ్ ఏంటి?

### జగన్‌కు మంత్రి లోకేశ్ సూటి ప్రశ్న

# అసెంబ్లీ పొడిగింపా? రాష్ట్రపతి పాలనా?

ఇటీవల ఢిల్లీలో బీజేపీ అగ్రనాయకత్వం ఆ పార్టీ ఎంపీలతో సమావేశమైన సందర్భంగా జమిలి ఎన్నికలపై స్పష్టమైన సంకేతాలిచ్చినట్లు తెలిసింది. కేంద్రం అనుకున్నది అనుకున్నట్లుగా అమలు చేస్తే.. జమిలి ఎన్నికల్లో మొదటి దశ 2029 జూన్ లేదా జూలైలో జరిగే అవకాశం ఉంది. ప్రస్తుత మోదీ ప్రభుత్వ పదవీకాలం 2029 జూన్‌తో ముగియనున్న సంగతి తెలిసిందే. వచ్చే లోక్‌సభ ఎన్నికలను రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో కలిపి జమిలిగా నిర్వహించాలని కృతనిశ్చయంతో ఉన్నందునే నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం తెరలేపినట్లు చెబుతున్నారు. అయితే జనాభా సంఖ్యను పరిగణనలోకి తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే వివిధ రాష్ట్రాల నుంచి.. ముఖ్యంగా ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమై ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని కేంద్రం గ్రహించిందంటున్నారు. ఈ సమస్య లేకుండా ఉండేందుకే రాష్ట్రాల వారీగా 50 శాతం మేరకు నియోజకవర్గాల పెంపు సూత్రాన్ని తెరపైకి తెచ్చిందని చెబుతున్నారు.

**రాష్ట్రపతి పాలన విధిస్తే..** తెలంగాణ వంటి రాష్ట్రాల శాసనసభల పదవీకాలం జమిలికి ఆరు నెలల ముందే ముగియనున్న నేపథ్యంలో.. ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు 2029 జూన్‌లో లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతాయన్నది స్పష్టమవుతోంది. ఇందుకు అనుగుణంగా తెలంగాణ శాసనసభ కాలపరిమితిని కూడా పొడిగించాల్సి ఉంది. అందుకు వీలు కలిగించే రాజ్యాంగ సవరణ బిల్లులు ప్రస్తుతం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనలో ఉన్నాయి. జేపీసీ పరిశీలన అనంతరం బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అయితే అసెంబ్లీల కాలపరిమితి ముగిసే రాష్ట్రాల్లో మిగిలిన కాలానికి రాష్ట్రపతి పాలన విధిస్తారంటూ కొత్త వాదనను బీజేపీ నేతలు వినిపిస్తున్నారు. అదే జరిగితే లోక్‌సభ ఎన్నికల నాటికి కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలంగాణ వంటి బలమైన రాష్ట్రం సహకారం లేకుండా పోతుంది. ఇది ఒక రకంగా తమ పార్టీకి నష్టమేనని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. అయితే రాష్ట్రపతి పాలనను విపక్షాలు అంగీకరించే ప్రసక్తే ఉండదని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి.

# జాతీయ రాజకీయాల్లో రేవంత్‌రెడ్డి జోరు

సీఎం రేవంత్ రెడ్డికి జాతీయ స్థాయిలో గుర్తింపు పెరుగుతోంది. రాబోయే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ) ఆయనను కీలక బాధ్యతలతో రంగంలోకి దించుతోంది. కేరళ, అసోం, గోవా రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరిలో త్వరలో జరగనున్న ఎన్నికల కోసం రేవంత్ రెడ్డిని స్టార్ క్యాంపెయినర్‌గా ఏఐసీసీ ప్రకటించింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వంటి దిగ్గజ నేతలతో కలిసి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రాల్లో ప్రచార పర్వంలో పాల్గొనబోతున్నారు. పుదుచ్చేరి స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లకు కూడా చోటు దక్కింది.

## లఢఖ్‌లో భారీగా మంచు తుపాను... ఆరుగురి మృతి

లఢఖ్‌లోని జోజిలా పాస్ సమీపంలో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. శ్రీనగర్–లేహ్ జాతీయ రహదారిపై భారీగా మంచు చరియలు విరిగిపడటంతో పలు వాహనాలు వాటి కింద చిక్కుకుపోయాయి. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు చేపట్టిన అధికారులు, తొలుత ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని భావించారు. అయితే, గాలింపు చర్యలు కొనసాగిస్తుండగా, మంచు కింద కొన్ని వాహనాలు పూర్తిగా కూరుకుపోయినట్లు గుర్తించారు. వాటిని వెలికితీయగా ఆరు మృతదేహాలు లభ్యమయ్యాయి. గాయపడిన ఐదుగురిని రక్షించి చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో శ్రీనగర్–లేహ్ జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. శిథిలాలను తొలగించి, మార్గాన్ని పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. శ్రీనగర్ నుంచి లేహ్ వరకు ఉన్న ఈ 434 కిలోమీటర్ల పొడవైన రహదారి వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. సుమారు 11,575 అడుగుల ఎత్తులో ఉండే జోజిలా పాస్ మీదుగా ఇది వెళుతుంది. ఈ మార్గంలో తరచూ హిమపాతాలు సంభవిస్తుండటంతో, ఏడాది పొడవునా సురక్షిత ప్రయాణం కోసం జోజిలా పాస్ కింద భారీ సొరంగం నిర్మాణంలో ఉంది.

# అమరావతిపై మీ స్టాండ్ ఏంటి?

అమరావతి రాజధాని అంశంపై వైసీపీ అధినేత జగన్ తన వైఖరిని స్పష్టం చేయాలని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. "ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని మా నినాదం. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. అమరావతి పై మీ స్టాండ్ ఏంటి జే టర్న్ జగన్ గారూ?" అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన సవాల్ విసిరారు. రాజధానిపై తమ ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేస్తూనే, జగన్ ను లోకేశ్ సూటిగా ప్రశ్నించారు.మరోవైపు, తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో లోకేశ్ ట్వీట్ చేశారు. "తెలుగువారి ఆత్మగౌరవం కోసం, అణగారిన వర్గాలకు అండగా మన తెలుగుదేశం పార్టీ పుట్టి 44 సంవత్సరాలైంది. తెలుగుదేశం కుటుంబ సభ్యులమైన మనకు ఇది గర్వకారణమైన సందర్భం. ఆవిర్భావ స్ఫూర్తి, ఐకమత్యం చాటే సమయం ఇది. ఇది ఒక చిత్రం కాదు... రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమ, సకల శుభాల గెలుపుకు సంకేతమైన పసుపు జెండా ప్రస్థానం. మీ సోషల్ మీడియా ఖాతాలలో డీపీని పెట్టి, మీ ఇంటిపై పార్టీ జెండా ఎగరేసి 'నేను తెలుగు వాడిని... నాది తెలుగుదేశం పార్టీ' అని గర్వంగా చాటండి" అంటూ లోకేశ్ పిలుపునిచ్చారు.

# మిషన్ కర్మయోగిలో ఆంధ్రప్రదేశ్ భేష్:

ఈ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మరో ముఖ్యమైన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఏప్రిల్ 2 నుంచి 8 వరకు 'సాధన సప్తాహ' జాతీయ లెర్నింగ్ వీక్‌ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వారం రోజులపాటు అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు చురుకుగా పాల్గొని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ూ×) కోర్సును పూర్తి చేయడం తప్పనిసరి చేయడం జరిగిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ వ్యవస్థను ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా మార్చి ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించాలనే లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం పెట్టుకుందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని, సామర్థ్యాలను పెంచుకోవాలని కోరారు. ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడం, మెరుగైన సేవలు అందించడమే 'సాధన సప్తాహ' ఉద్దేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జై శ్రీరామ్

తెలంగాణ ప్రభుత్వం తరఫున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

# తరుణీ తరుణం

తెలంగాణ రాజకీయాల్లో మహిళా నాయకత్వం పెరగనుందా!? అసెంబ్లీ మూడో వంతుకుపైగా మహిళలతోనే నిండనుందా!? ఇందుకు అనుగుణంగానే, రాబోయే ఎన్నికల్లో తమ కుటుంబ సభ్యులను బరిలోకి దింపేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలు పావులు కదుపుతున్నారా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి రాజకీయ వర్గాలు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే తెలంగాణలో శాసనసభ స్థానాల సంఖ్య 179కి, లోక్‌సభ స్థానాల సంఖ్య 26కు పెరగవచ్చని ఇప్పటికే కథనాలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనితోపాటు, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తే.. దాదాపు 60 మంది మహిళలకు శాసనసభలో అడుగు పెట్టే అవకాశం దక్కనుంది. ప్రస్తుత శాసనసభలో ఇద్దరు మంత్రులు సహా పదిమంది మహిళలు మాత్రమే ఉన్నారు. ఇది మొత్తం సభ్యుల సంఖ్యలో కేవలం 8 శాతం మాత్రమే. ఇక, లోక్‌సభలోనూ ఎనిమిదిమంది మహిళలకు అవకాశం దక్కనుంది. వెరసి, ఇప్పటికే ఉన్న పదిమందికితోడు మరో 60 మంది వరకూ మహిళల్లో కొత్త తరం రాజకీయాల్లోకి రానుంది.

ఈ నేపథ్యంలో, ప్రధాన పార్టీల్లోని సీనియర్లు తమ కుటుంబ ప్రాతినిధ్యాన్ని విస్తరించేందుకు, మహిళా వారసులను రంగంలోకి దింపేందుకు ఇప్పటికే పావులు కదుపుతున్నారు. కొందరు ఇప్పటికే క్రియాశీలంగా పని చేస్తున్నారు కూడా. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా దంపతుల కుమార్తె సుష్మిత, రంగారెడ్డి జిల్లా మాజీ చైర్‌పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆకుల లలిత, అన్నపూర్ణమ్మ, అరుణతార, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి భార్య నిర్మల, కుమార్తె, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయారెడ్డి తదితరులు రాజకీయాల్లో ఇప్పటికే క్రియాశీలంగా ఉన్న విషయం తెలిసిందే. రిజర్వేషన్లు కలిసి వస్తే పోటీకి వీరంతా సిద్ధంగా ఉన్నారు కూడా. ఇక, అవకాశం వస్తే ఈసారి పోటీకి మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి సై అంటున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అలాగే, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు కోడలు డాక్టర్ దీప, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ కుమార్తె స్నిగ్ధారెడ్డి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి చిన్న కోడలు చరిష్మా రెడ్డి; మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిష, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కోడలు దివ్యారెడ్డి; మంత్రి సీతక్క కోడలు కుంజ పుష్పాంజలి; బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి భార్య జ్యోతి; మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భార్య లక్ష్మి; మంత్రి వెంకట్‌రెడ్డి సతీమణి సబిత, కుమార్తె ప్రణతి తదితరులు సైతం రిజర్వేషన్లు అనుకూలిస్తే బరిలోకి దిగేందుకు ఆసక్తి చూపుతున్నారని రాజకీయ వర్గాలు వివరిస్తున్నాయి. నిజానికి, తెలంగాణలో కొత్తగా 60 అసెంబ్లీ సీట్లు పెరగడమే కాకుండా అంతే సంఖ్యలో మహిళలకు అవకాశాలు దక్కనున్నాయి. దాంతో, ఇప్పటికే రాజకీయాల్లో క్రియాశీలంగా పని చేస్తున్న మహిళా నాయకులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునే అవకాశం ఉంది. ఇక, రాజకీయ కుటుంబాలకు చెందిన నాయకులు కూడా తమ వారసురాళ్లను బరిలోకి దింపేందుకు ఉత్సుకత చూపే అవకాశాలున్నాయి. వెరసి, రాష్ట్రంలో కొత్త నాయకత్వం.. అందులోనూ మహిళా నాయకత్వం పెరిగే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

# సస్పెన్షన్ సరిపోదు!




ప్రభుత్వ పాఠశాలలు విద్యాబుద్ధులు నేర్పే ఆలయాలుగా కాకుండా కొందరు ఉపాధ్యాయుల వల్ల వెకిలిచేష్టలకు నిలయాలుగా మారుతుండటం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయం. నారాయణపేట జిల్లా మద్దూరు ప్రభుత్వ పాఠశాలలో విలువలు నేర్పాల్సిన టీచర్ కంప్యూటర్ ల్యాబ్‌లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థినిని అమాంతం ముద్దు పెట్టుకోవాలని చూడటం అమానుషం. సీసీటీవీ ఫుటేజీలో ఈ అసభ్య ప్రవర్తన బయటపడటంతో డీఈఓ సస్పెన్షన్ వేటు వేశారు కానీ అది సరిపోతుందా? ఇలాంటి ఘటనలు ఒక్క నారాయణపేటకే పరిమితం కాలేదు. గతంలో నిర్మల్ జిల్లా నర్సాపూర్ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థినుల పట్ల కీచక పర్వం సాగించి పోక్సో కేసులకు గురయ్యారు. తాజాగా నిర్మల్ రూరల్ పరిధిలోని కొండాపూర్ పాఠశాల విద్యార్థినులపై కూడా ఒత్తిడి తెచ్చి లైంగిక వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదైంది. వరుసగా ఇన్ని ఉదంతాలు వెలుగుచూస్తున్నాయంటే కీచక గురువులకు చట్టం అన్నా వ్యవస్థ అన్నా భయం లేకుండా పోయిందని స్పష్టమవుతోంది. ఇలాంటి అకృత్యాలు జరిగినప్పుడు సస్పెన్షన్ కాకుండా ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగిస్తే కాని వారికి బుద్ధి రాదు. పాఠశాలలకు తమ పిల్లల్ని పంపించాలంటే తల్లిదండ్రులు భయపడే పరిస్థితి వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రతి పాఠశాలలో విద్యార్థినుల రక్షణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రతిరోజూ పర్యవేక్షించాలి. కీచక గురువులపై విచారణను వేగవంతం చేసి వారిని కఠిన కారాగారానికి పంపాలి. వారిని ప్రభుత్వ సర్వీసు నుంచి శాశ్వతంగా బహిష్కరించాలి.

## పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ వ్యాఖ్యలపై భారత్ మండిపాటు

పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ దేశంలోని షియా మత పెద్దలతో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్ పట్ల సానుభూతి ఉన్నవారు అక్కడికే వెళ్లిపోవాలని మునీర్ అన్నట్లు వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్‌లో మైనారిటీలపై, ముఖ్యంగా షియా వర్గంపై జరుగుతున్న వ్యవస్థాగత అణచివేతకు ఈ వ్యాఖ్యలు నిదర్శనమని పేర్కొంది. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ ఈ విషయంపై స్పందించారు. "ఇవి విడివిడిగా జరిగిన ఘటనలు కావు. పాకిస్థాన్‌లో మైనారిటీలను బాధితులుగా మార్చే సుదీర్ఘకాలపు కుట్రలో భాగమే ఈ వ్యాఖ్యలు. గడిచిన కొన్నేళ్లుగా పాక్‌లో మైనారిటీల సంఖ్య దారుణంగా తగ్గిపోవడమే వారు ఎదుర్కొంటున్న భయానికి, అణచివేతకు నిదర్శనం. మైనారిటీల మానవ హక్కుల పరిరక్షణలో పాకిస్థాన్ రికార్డు ఎంత దారుణంగా ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు" అని జైస్వాల్ వివరించారు. ఓవైపు ప్రపంచ వేదికలపై 'ఇస్లామోఫోబియా' అంటూ గగ్గోలు పెట్టే పాకిస్థాన్, సొంత దేశంలో మాత్రం ముస్లిం మైనారిటీలపై దాడులు చేయడంపై ఇటీవలి నివేదికలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. యూరోపియన్ టైమ్స్ కథనం ప్రకారం, తన దేశంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి ప్రపంచ దృష్టిని మళ్లించేందుకే పాకిస్థాన్ బాధితురాలిగా నటిస్తూ దౌత్య .

# కులంతో పనేంటి?

తెలంగాణ రాష్ట్రంలో చదువుకొంటున్న ప్రతి విద్యార్థి తమ కులం, ఉప కులం వివరాలను ఇవ్వాలని, వాటిని గవర్నమెంట్ వెబ్‌సైట్‌లో పెట్టాలని, కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల వారు అడుగుతున్నారు. కేవలం వివరాలు ఇస్తే సరిపోదట. ఆ వివరాలను విద్యార్థి డైరీలో కూడా రాసి పెట్టుకోవాలట. కాన్వెంట్ స్థాయి నుంచి ఈ వివరాలను నమోదు చేయాలని నిర్బంధం చేయడం ఎంతవరకు సమంజసం? ప్రైవేట్ స్కూళ్లలో గానీ, ప్రభుత్వ పాఠశాలల్లో గాని చదువుతున్న విద్యార్థులకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నారని పాఠశాల యాజమాన్యాలు చెబుతున్నాయి. ఇది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమా? అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలా? తమకి ఇష్టం లేకపోతే కులం వివరాలను నమోదు చేసుకోవాల్సిన పనిలేదు. ఓటు వేసేటప్పుడే, ఆ అభ్యర్థులలో తనకు నచ్చిన వాళ్ళు లేకపోతే 'నోటా' ఆప్షన్ ఉంటుంది. అలాగే ఇక్కడ కూడా కులం వివరాలు చెప్పడం ఇష్టం లేని వారి కోసం ఒక ఆప్షన్ పెట్టాలి. ఒకటి, రెండవ తరగతులు చదువుతున్న పిల్లలు కూడా కులం అంటే ఏమిటి? ఉప కులం అంటే ఏమిటి? వాటిని డైరీలో రాయాలని టీచర్స్ చెప్తున్నారనీ అమాయకంగా అడుగుతున్నారు. పిల్లల్లో ఆ వయసు నుంచే కులాన్ని ఇంజెక్ట్ చేయడం దారుణమైన విషయం. ఒకవేళ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటే వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలి. రాయితీలు తీసుకునేవాళ్లు ఎలాగూ కుల వివరాలను ఇస్తారు. ప్రైవేట్ పాఠశాలల్లో ముఖ్యంగా 10వ తరగతి లోపు విద్యార్థులలో ఈ రకమైన ఆలోచనలు కలిగించటం సమాజాన్ని కుల సమాజాలుగా తయారు చేయడమే. కొన్నాళ్ల క్రితం వరకు సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్‌లో కూడా ఒక్కో కులానికి ఒక్కో స్టార్ పెట్టేవారు. అత్యధిక సంఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు ఆ పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ తర్వాత పాలకవర్గం దాన్ని ఉపసంహరించుకున్నది. తమకు అవసరమైన చోట్లనే ఆ వివరాలను నమోదు చేయాలి తప్ప, అన్నిచోట్లా బహిరంగంగా రాసే పద్ధతిని మానుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకవేళ ఇటువంటి నిర్ణయం తీసుకుంటే విద్యార్థులు, తల్లిదండ్రుల ఇష్టాయిష్టాలను అనుసరించి ఆ వివరాలను ఇవ్వడమా? ఇవ్వకపోవడమా అనేది వారి నిర్ణయానికే వదిలెయ్యాలి. నిర్బంధంగా ఆ వివరాలను సేకరించటం సరైనది కాదు. పిల్లల్లో చిన్ననాటి నుంచే కులానికి సంబంధించిన విష బీజాలు నాటడం సమాజానికి మంచిది కాదు. ఈ రోజు డైరీ వరకు రాయమని చెప్పిన వాళ్ళు తర్వాత కాలంలో వాళ్ళ ఐడెంటిటీ కార్డులోనూ, మెడల్లోనూ బోర్డులు వేయడానికి కూడా సిద్ధపడినా ఆశ్చర్యం లేదు. ఇటువంటి నిర్ణయాన్ని ఒకవేళ ప్రభుత్వం తీసుకుంటే దాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి.



# కాంట్రాక్టర్‌పై రెచ్చిపోయిన భూపాలపల్లి కలెక్టరేట్ ఉద్యోగి..

బిల్లులు చెల్లించాలని అడిగిన అతనిపై బూతు పురాణం మెదలెట్టారు కశ్యప్. కలెక్టరేట్‌లో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న విషయం మరిచి వీధి రౌడీలా బూతులు తిట్టడం మెదలెట్టారు. అది చాలదన్నట్లు టేబుల్‌పై ఉన్న వస్తువులతో కాంట్రాక్టర్‌పై ఏపీఏవో దాడి చేశారు. దీంతో సదరు కాంట్రాక్టర్‌కు ముఖానికి గాయాలు అయ్యాయి. భూపాలపల్లి కలెక్టరేట్ ఉద్యోగి తనపై దాడి చేశారంటూ పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. బిల్లులు క్లియర్ చేయకుండా కాంట్రాక్టర్లను ఏపీఏవో ఫణి భుషణ కశ్యప్ వేధిస్తున్నారని బాధితుడు ఆరోపిస్తున్నాడు. ప్రశ్నిస్తే దాడి చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. గతంలోనూ బిల్లులు చెల్లించకపోవడంతో సదరు అధికారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పుకొచ్చాడు వీరేందర్. దాన్ని మనసులో పెట్టుకుని ప్రస్తుత బిల్లులను ఇవ్వకుండా వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. తన బిల్లులు ఎందుకు చెల్లించడం లేదని అడిగినందుకే దాడి చేశారంటూ కాంట్రాక్టర్ వీరేందర్ తెలిపాడు.

# శోభాయాత్ర వేళ.. సీపీ వార్నింగ్

ఇప్పటికే శోభాయాత్ర జరిగే మార్గాలను పలు శాఖల అధికారులతో కలిసి పరిశీలించామన్నారు. శోభాయాత్ర జరిగే తీరును డ్రోన్లు, సీసీ టీవీ కెమెరాలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. దాదాపు 3 వేల మంది సిబ్బందితో ఈ శోభాయాత్రకు భద్రతను ఏర్పాటు చేశామని చెప్పారు. పిక్ పాకెటర్స్‌పై నిఘా కోసం క్రైమ్ టీమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. షీ టీంలు కూడా శోభాయాత్ర వెంట ఉంటాయన్నారు. ఈ శోభాయాత్ర వేళ.. వివాదాస్పద వ్యాఖ్యలు కానీ, రెచ్చగొట్టే వ్యాఖ్యలు కానీ చేయ వద్దని ప్రజలకు సూచించామన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర ప్రజలకు ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ వార్నింగ్ ఇచ్చారు. గతంలో జరిగిన తప్పిదాలు ఈసారి జరగకుండా ఉండే విధంగా తగిన జాగ్రత్తలు చేపట్టామని నగర సీపీ వీసీ సజ్జనార్ వెల్లడించారు.

# ఎండల నుంచి ఉపశమనానికి పకడ్బందీ చర్యలు





**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**రూ.56.65 లక్షలతో ప్రత్యేక కార్యాచరణ అమలు**

**8 చోట్ల షేడ్ నెట్‌లు, 9 చోట్ల చలివేంద్రాలు**

**అదనంగా నీటి ట్యాంకర్లు, బోర్ల మరమ్మతులు వేగవంతం**

**కర్నూలు నంది పత్రిక.....** నగరంలో వేసవి తాపం నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా రూ.56.65 లక్షలతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి సూచనల మేరకు నగరంలోని రాజ్ విహార్, కలెక్టరేట్, కొండారెడ్డి బురుజు, మున్సిపల్ కార్యాలయం, సి.క్యాంపు, కిడ్స్ వరల్డ్, చెక్‌పోస్ట్, బుధవారపేట వంటి ప్రధాన ప్రాంతాల్లో రూ.6.70 లక్షల వ్యయంతో 9 చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రాజ్‌విహార్, కలెక్టరేట్, ఫ్రైడ్ ప్లాజా, సి.క్యాంపు, బళ్లారి చౌరస్తా, ఐదు రహదారుల కూడలి తదితర ప్రాంతాల్లో రూ.9.95 లక్షలతో 8 చోట్ల షేడ్ నెట్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.10 లక్షలతో అదనపు ట్యాంకర్లను అద్దెకు తీసుకుని సరఫరా పెంచినట్లు తెలిపారు. రూ.20 లక్షలతో పాడైన బోర్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు శివారు ప్రాంతాల్లో కొత్త బోర్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే కెసి కెనాల్, కర్నూలు బ్రాంచ్ కెనాల్ పరిసరాల్లో జంగిల్ క్లియరెన్స్, కట్టల వేసే పనులకు మరో రూ.20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వేసవి కాలంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అధికారులు క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.కార్యక్రమంలో ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.




# అమ్మవారి శాలలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం.





**బేతంచెర్ల మార్చి 27 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణం నందుగల శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం( అమ్మవారి శాల) లో శ్రీ రామ నవమి పర్వ దినంను పురస్కరించుకొని శుక్రవారం నాడు,బేతంచెర్ల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తాదులకు అన్నప్రసాద వితరణ మరియు పానకం పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా గోపాల్, కందగడ్డల జనార్ధన్ మరియు బచ్చు సుబ్రహ్మణ్యం, కందగడ్డల రామ్మూర్తి,భీమిశెట్టి రాజేంద్ర కుమార్,బచ్చు లక్ష్మీనారాయణ అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొనడం జరిగింది.

# ఉపాధి మహిళా కూలి మృతి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 28:** బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన భూమా వెంకట లక్ష్మమ్మ అనే ఉపాధి మహిళ శుక్రవారం తెల్లవారుజామున నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందింది. రెండు రోజుల క్రితం గ్రామంలో ఉపాధి పనికి వెళ్లిన వెంకట లక్ష్మమ్మ పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తూ ప్రమాదవశాత్తు వాహనం పై నుండి కింద పడింది. ఆమెను వెంటనే నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందింది. ఈ సంఘటన తెలిసిన వెంటనే వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమాయదులపల్లి గ్రామాన్ని సందర్శించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. వెంకట లక్ష్మమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డేవిడ్ కుళాయి స్వామి సుబ్బరాయుడు రామచంద్రుడు తదితరులు వెంకట లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించారు.

# ధర్మానికి శ్రీరాముడు ఆదర్శం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**





**కర్నూలు నంది పత్రిక.....** ధర్మానికి శ్రీరాముడు ఆదర్శంగా నిలిచి, సత్యం, న్యాయం, నీతి మార్గాలను సమాజానికి చూపించిన ఆయన చరితం నేటి సమాజానికీ మార్గదర్శకంగా నిలుస్తోందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా నగరంలోని పాతబస్తీ తెలుగు వీధిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన శోభాయాత్రను కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరాముని ఆచరణలోని ధర్మం, సహనం, కర్తవ్యనిబద్ధత ప్రతి ఒక్కరూ జీవితంలో అవలంబించాల్సిన విలువలని పేర్కొన్నారు. కుటుంబ, సామాజిక జీవనంలో నైతిక విలువలు పెంపొందినప్పుడే సమాజం శాంతి, అభివృద్ధి దిశగా పయనిస్తుందని చెప్పారు. పండుగలు కేవలం ఆనందోత్సవాలకే పరిమితం కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసే అవకాశాలుగా భావించాలని సూచించారు. శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో నిర్వహించడం ద్వారా సమాజంలో సౌహార్ద వాతావరణం మరింత బలపడుతుందని తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శేషగిరి శెట్టి, కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.శ్రీహర్ష, మాజీ కార్పొరేటర్ రంగస్వామి, కైప పద్మలత, నాయకులు ప్రతాప్ రెడ్డి, హనుమంతు, అనిల్, నవీన్, నిర్వాహకులు భార్గవ్, ప్రేమ్, నవీన్, చంద్ర పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ



**పోరుమామిళ్ల మార్చి 27 (నంది పత్రిక):** వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రెడ్డి నగర్‌లోని కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పుణ్య వేడుకలో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పెద్దలు, పట్టణ ప్రముఖులు, భక్తులతో కలిసి సీతారాముల కల్యాణాన్ని ఆమె దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులతో ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సంతోషం నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, గ్రామ ప్రముఖులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

# శ్రీశ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కాటసాని కుటుంబ సభ్యులు.



సీతారామాపురంలో శ్రీశ్రీశ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శుక్రవారం నంద్యాల జిల్లాలోని అవుకు మండలం సీతారామపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు శ్రీరామనవమి సందర్భంగా సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించిన కాటసాని దంపతులు వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ మరియు యువనాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి మరియు విజయ మోహన్ రెడ్డి దంపతులు.. అనంతరం సీతారాముల చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు.ఈ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో గణపతినాయన మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామీణ ఆరోగ్య రంగ సిబ్బంది కొరతపై లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆందోళన.




**ఢిల్లీ . మార్చి 27 . (నంది పత్రిక ):** భారతదేశంలోని గ్రామీణ ఆరోగ్య రంగ సిబ్బంది కొరత ఆందోళన కలిగిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం లోక్ సభలో ప్రస్తావించారు.గ్రామీణ ఆరోగ్య సమస్యపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మాట్లాడుతూ దేశంలో బీస్సీ నర్సింగ్ కాలేజీలు 2014లో సుమారు 1,641 నుండి ప్రస్తుతం 2,500కి పైగా పెరిగిన, ప్రతి సంవత్సరం దాదాపు 2 లక్షల నర్సులు తయారవుతున్నప్పటికీ, తక్కువ వేతనాలు, ప్రోత్సాహకాల లేని కారణంగా నర్సులు విదేశాలకు వెళ్లిపోవడం జరుగుతుందని, దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు ప్రభావితమవుతున్నాయన్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, నర్సింగ్ సిబ్బంది నిలుపుదల కోసం మెరుగైన వేతనాలు, ప్రోత్సాహకాలు, పని పరిస్థితులు కల్పించాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె. పి నడ్డాను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు.

# చల్లగిరిగెలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా పట్టాభిరామ స్వామిని దర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**పోరుమామిళ్ల మార్చి 27 (నంది పత్రిక):** వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం చల్లగిరిగెల గ్రామంలో వెలసిన శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదిన వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, వారి సతీమణి తులసమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన నాయకులకు వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో నాయకులను సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చల్లగిరిగెలలోని ఈ దేవాలయం వేల సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన పవిత్ర క్షేత్రమని తెలిపారు. కలియుగ ఆరంభంలో పాండవుల మనవడు జనమేజయ మహారాజు ఈ ఆలయాన్ని ప్రతిష్ఠించారని పేర్కొన్నారు. ఆలయానికి దక్షిణ ముఖద్వారం ఉండటం ప్రత్యేకతగా వివరించారు. సమీపంలోని మామిడికోన ప్రాంతం నుండి ఋషులు వచ్చి స్వామివారిని పూజించేవారని స్థానిక విశ్వాసం ఉందని గుర్తుచేశారు.ఇక్కడ శ్రీరామచంద్ర స్వామి పద్మాసనంలో ధ్యానముద్రతో కూర్చుని ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామికి బ్రహ్మవిద్యా రహస్యాన్ని ఉపదేశిస్తున్నట్లుగా విగ్రహాలు ఉండటం అరుదైన ఆధ్యాత్మిక విశేషమని తెలిపారు. నల్లసేనపు రాతితో తయారైన సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వాముల విగ్రహాలు భక్తులను ఆకర్షిస్తున్నాయని చెప్పారు. ఆలయం చుట్టూ ఉన్న సహజ సౌందర్యం, శిల్పకళ ఈ క్షేత్రానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయని వివరించారు.గత 60 సంవత్సరాలుగా విశ్వశాంతి, లోకకళ్యాణం కోసం నిర్వహిస్తున్న సప్తాహ భజన మహోత్సవాలు ఆలయ ప్రాముఖ్యతను తెలియజేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఆదివారం భక్తులు పంటల క్షేమం కోసం తీర్థప్రసాదాలను తీసుకెళ్లి పొలాల్లో చల్లడం ఈ క్షేత్రంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఉగాది నుండి శ్రీరామనవమి వరకు జరిగే ఉత్సవాలు ప్రతి సంవత్సరం వైభవంగా జరుగుతున్నాయని వెల్లడించారు.

శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం కలగాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు దంపతులు



**కర్నూలు నంది పత్రిక.....** సీతారాముల ఆశీసులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఆకాంక్షించారు..ఎంపీ సొంత గ్రామమైన కర్నూలు రూరల్ మండలం పంచలింగాలలోని శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు..వేడుకల్లో భాగంగా సీతారాముల కల్యాణాన్ని గ్రామస్తులతో కలిసి తిలకించిన ఎం.పి దంపతులు, అనంతరం స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు...ఈ సందర్భంగా అందరికి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ, ఎన్ని కష్టాలు వచ్చినా ఏనాడు ధర్మాన్ని వీడని శ్రీ రాముడి జీవితం అందరికి ఆదర్శనీయమని , ఆయన చూపిన ధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు...

# డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ఉద్యమిద్దాం

## -డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు

**నంది పత్రిక :**డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచానికి సామాజిక సమస్యగా పరిణమించింది. దేశ అభివృధిలో చోదక శక్తిగా నిలిచిన యువత డ్రగ్స్ ఆల్కహాల్ మాదక ద్రవ్యాల మత్తులో చిక్కుకొని తమ శక్తి సామర్థ్యాలు నిర్వీర్యం చేసుకుంటున్నారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం యువత వినాశన కరంగ మారింది ఆశలు ఆకాంక్షలు కన్న కలలు విచ్చిన్నమై కుటుంబాలలో ఆనందకరమైన జీవితానికి అవరోధం కావడం శోచనీయం.ఐ'రా'స జూన్26 న ప్రపంచ డ్రగ్స్ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపాలని 1987 నుండి ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అరికట్టేందుకు సభ్య దేశాల ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేస్తూ మాదక ద్రవ్యాల మహమ్మారికి వ్యతిరేకంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుంది. . డ్రగ్స్ మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల వినియోగం రావాణా వల్ల ఏర్పడే దుష్ఫలితాల పట్ల ప్రజలకు పౌరసమాజానికి అవగాహన చైతన్యం కలిగించడం ముఖ్య ఉద్దేశం

**పత్రికల్లో మీడియాలో డ్రగ్స్. మాదక ద్రవ్యాల వినియోగం వార్తలు సమాజాన్ని కలవర పెడుతున్నాయి.**

ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ మాఫియా రాజ్యమేలుతుంది. చిన్న పట్టణాల నుంచి మెట్రోపాలిటన్ నగరాలకు డ్రగ్స్ వ్యాపారం మూడు పువ్వులు ఆరవై కాయలుగా కొనసాగుతుంది స్కూల్ కాలేజీ యూనివర్సిటీలు డ్రగ్స్.విక్రయ కేంద్రాలుగా విలసిల్లుతున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యాపారం మాఫియా యువతను నిర్వీర్యం చేస్తూ లక్షల కోట్ల చీకటి వ్యాపారం చేస్తున్నాయి. యువత మత్తు కు ఆకర్షితులై మత్తు నుండి బయట పడలేక తమ జీవితాలను బలిచేసుకుంటున్నారు. కొంత మంది ఆత్మహత్యలకు పాల్పదుతున్నరు.పెరిగిన డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగంలిప్రపంచవ్యాప్తంగా దాదాపు 269 మిలియన్ల మంది మాదక ద్రవ్యాలకు బానిస అయ్యారని నివేదికలు వెల్లడించాయి. వీరే కాకుండా ఎప్పుడన్నా ఒకసారి వినియోగించేవారు 5.5% మంది ఉన్నారు. దేశంలో మద్యం వినియోగించే వారు16 కోట్ల మంది గంజాయి 3.1 కోట్లు హీరోయిన్ 2.8 కోట్లు కోకైన్ ఇతర మత్తుపదార్తాలు 1.18 కోట్ల మంది వాడుతున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం ప్రపంచ వ్యాప్తంగా 2004లో 21 శాతం వాడుతుంటే నేడు 29.5% పెరిగిందని యు'ఎన్'ఓ'డి'సి విడుదల చేసిన నివేదిక తెలిపింది .ఈ నివేదిక ప్రకారం మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ప్రపంచ వ్యాప్తంగా అర మిలియను మంది 2019లో మరణిస్తే ఇండియాలో జరిగిన ఆత్మహత్యల్లో ఎక్కువ శాతం ఈ కోవకు చెందినవేనని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ఉపయోగించే వారు 0.71 శాతం ఉంటే ప్రపంచ సగటు కంటే ఎక్కువగా మన దేశంలో 2.65% ఈ ప్రమాదకరమైన డ్రగ్స్ వాడుతున్నారని నివేదిక పేర్కొంది 1985లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టాన్సెస్ చట్టం ప్రకారం మాదద్రవ్యాలు కలిగి ఉండటం సరఫరా ఉత్పత్తి చట్టరీత్యా నేరం అయినప్పటికీ ఈరోజు మనదేశంలో విచ్చల విడిగా డ్రగ్స్ దొరుకుతూనే ఉన్నాయి. వాడకం పెరుగుతుంది ఇంతటి ప్రమాదకరమైన సమస్య రోజురోజు కు తీవ్రమవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీని కోసం తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి.

**నిరంతర అప్రమత్తత** డ్రగ్స్ మాదక ద్రవ్యాల దుర్వినియోగం డాగ్స్ అక్రమ రవాణా కు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాలు ఒక రోజు కాకుండా నిరంతరం జరగాలి. వీటివల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలి. ఈ సమస్య పరిష్కరించడానికి సమర్థవంతమైన పాలన చట్టబద్ధమైన విధానాలను రూపొందించాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థలు మహిళా సంఘాలు పౌర సమాజం స్వచ్ఛంధ సంస్థలు మాదక ద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు



కార్యక్రమాలు పట్ల ప్రజలకు అవగాహన కలిగించాలి .డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక సమాచారాన్ని పంచుకోవాలి మాదకద్రవ్యాలు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రభుత్వాలు రాజ్యాంగ వ్యవస్థలు ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు విద్యావేత్తలు సమిష్టిగా కృషి చేయాలి ఒక్కరోజు మాత్రమే దీని గురించి ఆలోచించి మర్చిపోకూడదు అక్రమ రవాణా ఎదుర్కోవడానికి అంతర్జాతీయంగా దేశాల మధ్యన సహకారం అవసరం. వ్యక్తులు కుటుంబాలు సమాజాలపై మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి అవగాహన చైతన్యం కలిగించాలి .నివారణ చికిత్స పునరావా స కార్యక్రమాలను ప్రోత్సహించాలి . మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ సంపూర్ణ భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజం యొక్క ప్రాముఖ్యతను ప్రచారం చేయాలి . వర్క్ షాపలు సదస్సులు చర్చలు ఏర్పాటు చేయాలి. మత్తు పదార్థాలు కు వ్యతిరేకంగా ప్రచారం చేసే వ్యక్తులను సంస్థలను అవార్డులుఇచ్చి ప్రోత్సహించాలి. పాఠశాలలు కళాశాలలో డ్రగ్స్ ప్రభావాలు గురించి సదస్సులు నిర్వహించాలి. నైతిక విద్యను పాఠ్యాంశంలో ప్రవేశపెట్టి డ్రగ్స్ రహిత ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించే విద్య బోధన పాఠ్య ప్రణాళికలు అమలు చేయాలి.

**కాశ్మీర్ మాదక ద్రవ్యాల ప్రభావం**

కాశ్మీర్ ప్రాంతములో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగానికి యువత బానిసలుగా మారిపోతున్నారు. జమ్ము కాశ్మీర్లో దాదాపు 10 లక్షల జనాభా వుంటే 8 శాతం ప్రజలు గంజాయి ఓపియాయిడ్లు వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డారు ఈ సమాచారాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో వెల్లడించారు. రేహబి లేషన్ కొరకు వచ్చే రోగుల సంఖ్య ఓ 10 ఏళ్లకు ముందు రోజుకు 10బి 12 డ్రగ్స్ అడ్డిక్షన్ కేసులు వచ్చేవి ఇప్పుడు 150బి 200 కేసులు వస్తున్నాయి ఇది ఆందోళన కలిగించే విషయం అని సైక్రటిస్ట్ డాక్టర్ ప్రొఫెసర్ యాసిర్ రాధార్ ప్రకటించారు. దేశంలో చాలా చోట్ల డ్రగ్స్ మాదక ద్రవ్యాల వ్యసారం విస్త్రరించి వుంది.

**ఐ 'రా'స నివేదిక డ్రగ్స్ అంచనా**

ఐక్య రాజ్య సమితి నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 157 దేశాల్లో గంజాయి సాగు అవుతుంది. దేశంలో అనేక రాష్ట్రాలలో ఈ సమస్య తీవ్రంగా వుంది ఈశాన్య రాష్ట్రాలు అంతర్జాతీయ పోర్టులు ప్రైవేట్ పోర్టులు ద్వారా ఎక్కువ సప్లయ్ అవుతుంది కృష్ణా పట్నం పోర్టు శంషాబాద్ ఎయిర్ పోర్టులో డ్రగ్స్ మాదక ద్రవ్యాలు పట్టుబడుతున్నాయి. అభివృధి చెందుతున్న పేద దేశాలలో ఈ వ్యాపారం ఎక్కువగా జరుగుతుంది. ప్రపంచీకరణ కార్పొరేటీకరణ ప్రభావం వల్ల డాగ్స్ వ్యాపారం విస్తరిస్తుంది. 20 30 నాటికి మాదకద్రవ్యాల వ్యాపారం 11% పెరిగిపోతుందని ఐ'రా'స నివేదిక పేర్కొంది. ఆకలి 'దారిద్రం 'పేదరికం నిరుద్యోగం' వైద్యం అందకపోవడం లాంటి అనేక సమస్యలతో సతమవుతున్న ప్రజలను కార్పొరేట్ సంస్థలు మాదకద్రవ్యాల వ్యాపారంతో దేశాన్ని దోచుకోవడంతో పాటు యువతను నిర్వీర్యం చేస్తున్నారు. మత్తుకు బానిస లైన యువత డాగ్స్ ను పొందడం కోసం అనేక ఘాతకాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. యువత హింసకు దోపిడీకి పాలుపడుతున్నారు. హింస పెరిగిపోతుంది. కార్పోరేట్ సంస్థల ప్రభుత్వాలు అండగా నిలవడం కరోన మహమ్మారి ప్రపంచాన్ని వనణికించిన సమయంలోను కార్పొరేట్ల దందాను ప్రభుత్వాలు అరికట్టలేకపోయాయి. ఉచిత వాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రవర్తించి కాసులు దండుకునేందుకు దారులు వేసింది.

**యువత శక్తి నిర్వీర్యం** డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం యువతను శారీరకంగా మానసికంగా కుంగ తీస్తుంది.తీవ్రమైన భావోద్వేగాలకు గురిచేస్తుంది. యువ శక్తే దేశ శక్తి అంటున్న ప్రభుత్వాలు యువ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసే బలహీన పరిచే మత్తు పదార్థాల మాదక ద్రవ్యాల వైపు పయనిస్తున్న యువతను కట్టడి చేయలేక పోవడం పాలకుల నిలక్ష్యానికి ప్రతీక డ్రగ్స్ వినియోగం వల్ల దేశాభి వృదికి వెన్నెముకగా వుండ వలసిన యువత నిర్విర్యంఅవుతుంది. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే భౌతిక మానసిక సామాజిక ఆర్థిక నష్టాల గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలి.

నషా ముక్త్ భారత్ అభియాన్ పథకం ద్వారా272 జిల్లాలో 13000 మంది వలంటర్లను పెట్టీ డ్రగ్స్ అరికట్టాలన్న కార్యాచరణ అమలుకు నోచుకోలేదు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ప్రభుత్వం పబ్బులు ' క్లబ్బులు సినీ పరిశ్రమలో పాటశాల కళాశాల స్థాయిలో డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించాలి. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా కేసులను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి దోషులకు కటిన శిక్షలు అమలు చెయ్యాలి.ఐటి పరిశ్రమలో డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వ్యాపారాన్ని అరికట్టాలి. డ్రగ్స్ అడిక్ట్ గా మారిన యువతకు సమగ్ర వైద్య ఆరోగ్య పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలికౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల మీద అవగాహన కలిగించాలి. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడటానికి విధ్య నివారణ చికిత్స చట్టాల అమలుతో కూడిన ఏకీకృత విధానం అమలు చెయ్యాలి.మాదక ద్రవ్యాల దుర్వినియోగం సమాజం ఉమ్మడి సమస్య డ్రగ్స్ రహిత సమాజ స్థాపన ప్రతి పౌరుని

**సామాజిక బాధ్యత.** భవిష్యత్తు తరాలకు డ్రగ్స్ మాదక ద్రవ్యాల బారిన పడకుండా సమగ్ర మాదక ద్రవ్యాల వ్యతిరేఖ వ్యూహాన్ని ప్రభుత్వాలు అనుసరించాలి. ప్రతి పౌరుడు ఆరోగ్యకరమైన సురక్షితమైన ప్రపంచం వైపుకు ప్రోత్సహించిన నాడే డ్రగ్స్ మాదక ద్రవ్యాల వినియోగం రవాణా వ్యతిరేక దినానికి సార్థకత. డ్రగ్స్ మాదక ద్రవ్యాల మహమ్మారి నుండి యువతను రక్షించే చర్యలు ప్రభుత్వం చేపట్టాలి

**యువతే దేశ భవిత డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం దీక్ష బూనాలి.**

అందరికీ ఆరోగ్యం లక్ష్య సాధనకు

సమగ్ర వైద్య ఆరోగ్య సంరక్షణ సంగ్ర వ్యాహాలను రూపొందించి డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రభుత్వాలు సమాజం ఉద్యమించాలి

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**కరీంనగర్**

# ఎస్. రంగాపురంలో హోరాహోరీగా ఎద్దుల బండలాగుడు పోటీలు

**ఘనంగా ప్రారంభించిన బత్తుల రమేష్ రెడ్డి**

**రెండవ బహుమతి రూ. 70 వేలు అందజేసిన రమేష్ రెడ్డి**

**నందిపత్రిక -ప్యాపిలి** శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని కలచట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్. రంగాపురం గ్రామంలో నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలు కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. గ్రామీణ సంస్కృతిని, రైతన్నల నైపుణ్యాన్ని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ నాయకులు శ్రీ బత్తుల రమేష్ రెడ్డి వారి కుమారుడు సాకేత్ రెడ్డికి ఎస్. రంగాపురం గ్రామస్తులు, యువత అపూర్వ స్వాగతం పలికారు.గ్రామీణ క్రీడలను, రైతులను ప్రోత్సహించాలనే సత్సంకల్పంతో ఈ పోటీల్లో గెలుపొందే విజేతలకు అందించే రెండవ బహుమతి రూ. 70,000 వేల రూపాయలను బత్తుల రమేష్ రెడ్డి వ్యక్తిగతంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగ సమయాల్లో ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల గ్రామాల మధ్య ఐక్యత పెరుగుతుందని, యువతకు మన సంప్రదాయ క్రీడల పట్ల మక్కువ కలుగుతుందని ఆకాంక్షించారు.

పోటీలు ప్రారంభం కావడంతో ఎస్. రంగాపురం పరిసర ప్రాంతాలు జనసందోహంతో కిక్కిరిసిపోయాయి. వివిధ ప్రాంతాల నుండి రైతులు తమ బలిష్టమైన ఎద్దులతో పోటీలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపారు. బండను లాగుతూ ఎద్దులు చూపే ప్రతాపం ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని పోటీలను తిలకించారు.



# పన్ను చెల్లింపునకు మిగిలింది.. "మూడు రోజులే"

**నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**

**కర్నూలు నంది పత్రిక.....** నగరపాలక సంస్థకు ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు చెల్లించడానికి మిగిలింది మూడు రోజులే కావడంతో ప్రజలు ఆలస్యం చేయకుండా పన్నులు చెల్లించాలని మేనేజర్ యన్.చిన్నరాముడు కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెల 31తో ముగియనున్నందున అదేరోజుతో 50 శాతం వడ్డీ రాయితీ అవకాశం సైతం ముగుస్తుందని పేర్కొన్నారు. శుక్రవారం కల్లూరు వార్డు కార్యాలయం 84, 85వ సచివాలయం, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయం, నగరపాలక కొత్త, పాత కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. చివరి వరకు వేచి ఉండకుండా సత్వరమే పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. పన్నులు చెల్లించేందుకు నగరపాలక కార్యాలయానికే రావాల్సిన అవసరం లేదని, నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహ కల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ఈ కౌంటర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ.70.30 కోట్ల ఆస్తి పన్నులు వసూలు అయ్యాయని, మిగిలిన బకాయిలను ప్రజలు జాప్యం చేయకుండా చెల్లించాలని సూచించారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణం





**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 . (నంది పత్రిక ):** నంద్యాల సంజీవనగర్ శ్రీ భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో రామాలయములో ఉన్న ఓపెన్ ఆడిటోరియంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణమునకు పాల్గొనే భక్తులందరికీ పానకం, మజ్జిగ, చల్లటి నీరు, మరియు ప్రసాద వితరణ శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.సాయంత్రం 6 గంటలకు నంద్యాల సంజీవ్ నగర్ మరియు శ్రీనివాస్ నగర్ పురవీధుల గుండా స్వామి వార్ల గ్రామోత్సవం నిర్వహించారు.

# శ్రీరామనవమి పండుగ సందర్భంగా కాషాయం జెండాలు పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. మార్చి 27 . (నంది పత్రిక ):**చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా అరుంధతి నగర్ లో ( హరిజనవాడ ) ఇంటింటికి కాషాయం జెండాలు దాతల సహకారంతో ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో చింతలపల్లె వాసు మాట్లాడుతూ ఉగాది నాడు బయటి పేటలో ఇంటింటికి కాషాయం జెండా లు ఇచ్చినాము మనమందరము కలిసి మెలిసి ఉండాలని ప్రతి ఒక్కరిలో దైవభక్తి దేశభక్తి కలిగి ఉండాలని మన ధర్మానికి ఏమన్నా ఆపద వస్తే మనమందరము కలిసి ఎదురుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వానర సేన టీం కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు



**కర్నూలు నంది పత్రిక....** ఘనంగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలను కోడుమూరు నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని కీర్తన హ్యాపీ హోమ్ లో వేడుకలు నిర్వహించారు .అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రేమట ప్రతాప్ రెడ్డి , కోడుమూరు రాముడు , , మామిదల పాడు గోపి, సుంకేసుల లక్ష్మణ్ , బెలగల్ ప్రేమర లక్ష్మన్న , జూలకల్లు జయన్న ,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.

### సీతారాముల కల్యాణ సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పించిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి దంపతులు. శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నాగమల్లేశ్వరరెడ్డి.





**శిరివెళ్ల :(నంది పత్రిక)** శ్రీరామనవమి పండుగ సందర్భంగా వేద సంకల్ప సేవ ట్రస్ట్ మరియు దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకల సంబరాలు. యాల్లూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గల రామాలయం నందు శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేద సంకల్ప సేవా ట్రస్ట్ మరియు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ వేడుకలను వేద పండితుల మంత్ర చరణల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగిందని రామనామ స్మరణతో మనసు ప్రశాంతత సకల శుభాలు కలుగుతాయని శ్రీరామ జయరామ జయజయ రామ వంటి మంత్రాలను జపించడం చాలా మంచిదని పానకం వడపప్పు శ్రీరామునికి నైవేద్యంగా సమర్పిస్తారని ఇది ఆరోగ్యపరంగా ఆధ్యాత్మికంగా కూడా విశేషమైనదని వారు తెలియజేశారు. మారుమూల పల్లెల్లో రామాలయాలలో శ్రీరామనవమి పండుగ నిర్వహించలేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ యొక్క కార్యక్రమాన్ని యాలూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని మరియు ఆంధ్రప్రదేశ్ 73 కు పైగా దేవాలయాలలో మరియు నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండల పరిధిలోని యాలూరు గ్రామంలో గల రామాలయంలో సీతారామ కళ్యాణం మరియు శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించేందుకు వేద సంకల్ప ట్రస్ట్ వారు సహాయం అందించారని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐదు మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అక్కడికి వచ్చినటువంటి భక్తులకు కళ్యాణం అనంతరం తీర్థ ప్రసాదములతో పాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలో శ్రీరాములవారి గ్రామ ఉత్సవం నిర్వహించడం జరిగింది. అలాగే పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగిందని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి మరియు ఆ దేవాలయ కమిటీ సభ్యులు, యూత్, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెండు లక్షల 25 వేల తో పంచలోహ విగ్రహాలు



**కర్నూలు నంది పత్రిక....** శ్రీ రామాంజనేయ స్వామిదేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేలాది భక్తులు హాజరయ్యారు. అన్న ప్రసాదం పెట్టారు. రెండో ఏడాది శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పురస్కరించుకొని రెండు లక్షల 25 వేల తో రాముడు లక్ష్మణుడు సీతాదేవి ఆంజనేయస్వామి లా పంచాల్లోహ విగ్రహాలను రామాంజనేయ స్వామి దేవాలయం కమిటీ సభ్యులకు సమర్పించారు. లక్షన్నర కే లక్ష్మన్న ఇవ్వగా 75వేలు మల్లెల పుల్లారెడ్డి ఇచ్చిన 2,25,000 ఇవ్వడంతో పంచలోహ విగ్రహాలు ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో తిరుపాల్ రెడ్డి, మురారి ప్రసాద్ ,రామన్న ,శివారెడ్డి , రఘురాం రెడ్డి రాముడు, పాల్గొన్నారు.



# జిల్లాలో "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్" అమలుకు కట్టుదిట్టమైన చర్యలు



### స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మార్చి 27(నంది పత్రిక):–** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్స్" (వ్యర్థ రహిత సంస్థలు) థీమ్ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ, ప్రభుత్వ కార్యాలయం, పాఠశాల, అంగన్వాడీ కేంద్రం తదితర సంస్థల్లో సమగ్రంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ అమలుపై అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్' థీమ్‌తో స్థిరమైన పారిశుధ్య సంస్కృతికి నాంది పలికే ఉద్యమంగా భావించి కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి సంస్థను వ్యర్థ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థాల వర్గీకరణలో 100% అమలు – మూలంలోనే పరిష్కారం

ప్రతి గృహం, ప్రతి సంస్థ స్థాయిలోనే తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను వేరు చేయడం తప్పనిసరి. తడి వ్యర్థాలను కంపోస్ట్ పిట్లలో లేదా చెత్త నుండి సంపద కేంద్రాల ద్వారా ప్రాసెస్ చేసి సేంద్రీయ ఎరువుగా మార్చాలి. పొడి వ్యర్థాలను శాస్త్రీయంగా సేకరించి రీసైక్లింగ్‌కు పంపించి ఆదాయ వనరుగా మలచాలి. ప్రమాదకర వ్యర్థాలను విడిగా సేకరించి సంబంధిత సంస్థలకు అప్పగించాలి. ప్రతి ప్రభుత్వ సంస్థలో మౌలిక సదుపాయాలు తప్పనిసరి గ్రీన్ (తడి), బ్లూ (పొడి), రెడ్ (ప్రమాదకర) డస్ట్‌బిన్‌లను ప్రతి కార్యాలయం, పాఠశాల, అంగన్వాడీలో ఏర్పాటు చేయాలి. ప్రతి సంస్థలో కంపోస్ట్ పిట్ నిర్మాణాన్ని రేపటి నుంచే ప్రారంభించాలి. వర్షపు నీటి నిల్వ కోసం రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను శాస్త్రీయంగా ఏర్పాటు చేయాలి. ప్లాస్టిక్ రహిత వాతావరణం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలి. ప్రతి సంస్థను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు హరిత రాయబారులు, స్వయం సహాయక సంఘాలు భాగస్వామ్యం కావాలి. పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలి.

**నెట్ జీరో లక్ష్యంతో ముందడుగు** ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలను సోలార్ పవర్ వైపు మళ్లించాలి. విద్యుత్ వినియోగంలో పొదుపు అలవాట్లను ప్రతి ఉద్యోగి పాటించాలి. కంపోస్ట్ ద్వారా తయారైన ఎరువును మొక్కల పెంపకానికి వినియోగించాలి.

**విద్యార్థుల్లో అవగాహన – భవిష్యత్‌కు పునాది** ఖీజీరో వేస్ట్, నెట్ జీరో అంశాలపై పాఠశాలలు, కళాశాలల్లో పోటీలు నిర్వహించాలి. చిన్నప్పటి నుంచే వ్యర్థాల వర్గీకరణపై అవగాహన కల్పించాలి.

**పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు** స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించాలి. ప్రతి యూనిట్‌లో డస్ట్‌బిన్‌లు, కంపోస్ట్ పిట్లు, ప్లాస్టిక్ ఫ్రీ వాతావరణంపై ఫోటోలు తీసి ఎస్ ఏ ఎస్ ఏ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలి.

**ప్రత్యేక సూచనలు** మునిసిపల్, తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు తమ సొంత నిధులతో సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. అపార్ట్‌మెంట్ అనుమతుల సమయంలో రైన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలు ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలి.బీసీ వెల్ఫేర్, మహిళా శిశు సంక్షేమ, ఐ టీ డి ఏ పరిధిలోని అన్ని సంస్థల్లో జీరో వేస్ట్ విధానాన్ని అమలు చేయాలి. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ సంస్థను "జీరో వేస్ట్ ఇనిస్టిట్యూషన్"గా తీర్చిదిద్దడం ద్వారా నంద్యాల జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలబెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# కలచట్లలో వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు ముఖ్య అతిథిగా బత్తుల రమేష్ రెడ్డి



**నందిపత్రిక –ప్యాపిలి** స్థానిక కలచట్ల గ్రామంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక చైతన్యంతో జరిగింది. గ్రామస్తులందరూ ఏకమై నిర్వహించిన ఈ వేడుకకు బత్తుల రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయంలోని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కనుల పండువగా సాగిన సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న బత్తుల రమేష్ రెడ్డి, గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సేవలో నిరంతరం పాల్గొనడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు బత్తుల రమేష్ రెడ్డిను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, స్వామివారి ప్రసాదాన్ని, ఫోటోను అందజేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# శ్రీ సుంకులమ్మ దేవాలయంలో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణం

### శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా 700 మంది పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ



**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 27 ( నంది పత్రిక )** శుక్రవారం శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా సుంకులమ్మ వీధిలో ఉన్న ఈ సుంకులా పరమేశ్వరి దేవస్థానం ఉత్సవ మండపంలో శ్రీ సీతారామ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. కళ్యాణ దాతలుగా భూమా మల్లికార్జున శెట్టి,బిలకంటి హరినాథ బాబు కుటుంబ సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులు కలిసి శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపించారు. ఆలయ పురోహితులు గుండంపాటి వేణుగోపాల శర్మ, దత్తయ్య శర్మ కళ్యాణ క్రతువు నిర్వహించారు. కళ్యాణం అనంతరం పలువురు దాతల సహకారంతో 700 మందికి పైగా భక్తులకు పానకం,వడపప్పు, అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకులా పరమేశ్వరి దేవస్థానం కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవి కృష్ణ, కార్యదర్శి చిమ్మా నాగన్న, ఉపాధ్యక్షులు యంచర్ల నరసింహయ్య, సంయుక్త కార్యదర్శి బైగ్గారి మురళి కృష్ణ, కోశాధికారి బైగ్గారి చిన్న ప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఓజా ప్రసాద్, బైగ్గారి సురేష్, మనోజ్, ఓజా సుబ్బయ్య (నాగిశెట్టి) తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవాలు

కోటగిరి మండలంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.మండల కేంద్రంలోని మిర్జాపూర్ కాలనీతో పాటు, ఎక్లాస్‌పూర్ క్యాంప్ నాగేంద్రపురం క్యాంపు పొతంగల్ మండలంలోని వివిధ గ్రామాలలో భక్తిశ్రద్ధలతో సీతారాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎక్లాస్‌పూర్ ఆలయ కమిటీ స్థానిక సర్పంచ్ వెల్లంకి సీతా కుమారి రంగబాబు చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. సీతారాముల కళ్యాణం యొక్క ప్రాముఖ్యతను మరియు ఆదర్శవంతమైన వారి జీవిత విశేషాలను ఆయన భక్తులకు వివరించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెల్లంకి సీతాకుమారి రంగబాబు చౌదరి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్, మాజీ సొసైటీ చైర్మన్ వేణిగాళ్ల సునీల్ కుమార్ చౌదరి పాల్గొన్నారు. వారితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం వేళలో బాజీ భజంత్రీలతో శోభాయాత్ర వీధుల గుండా భక్తులకు కనువిందులుగా చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు చుట్టుపక్క గ్రామాల భక్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు ఆలయాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.



**రుద్రవరం ప్రతినిధి మార్చి 27 (నంది పత్రిక):** మండలం లోని పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని పండుగగా నిర్వహించారు. అమ్మవారి శాల సమీపంలో గల పట్టాభి సీతారామస్వామి దేవస్థానం లో (చోళవేటి వారి దేవస్థానం) సీతా రాములవారి కళ్యాణము అర్చకులు, విశ్వనాథ శర్మ, రామకృష్ణ శర్మ ల ఆధ్వర్యంలో అంగరంగ వైభంగా కళ్యాణం నిర్వహించారు. అలాగే బెస్త కాలనీలో గల రామాలయంలో అర్చకులు వారణాశి గోపి శర్మ, శివ స్వాముల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు శ్రీరామ నవమి విశిష్టత తెలియజేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో రుద్రవరం గ్రామ మరియు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉమ్మడి కర్నూలు జిల్లాలో.. " 21 కొత్త మరియు అదనపు కోర్టులు"ఏర్పాటు కళకళ








**న్యాయ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రత్యేక కృషితో..**

**కర్నూలు, నంద్యాల లో జిల్లా జడ్జి క్యాడర్ కోర్టులు**

**ఆదోని, ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి క్యాడర్ కోర్టులు**

**శ్రీశైలంలో కొత్త జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు**

**మరో 16 జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులు కూడా**

**కర్నూలు/నంద్యాల బ్యూరో మార్చి27(నంది పత్రిక)** రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో కొత్త మరియు అదనపు కోర్టుల ఏర్పాటుకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర పడిన నేపథ్యంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏకంగా 21 కొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు కానున్నాయి. ఉమ్మడి జిల్లాలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిగా, ప్రస్తుతం నంద్యాల అసెంబ్లీ స్థానం నుండి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న ఎన్ఎండి ఫరూక్ స్థానిక జిల్లాల్లో కొత్త కోర్టు ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. ఈ నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ సంఖ్యలో కొత్త కోర్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించడంతో న్యాయవాద వర్గాల్లో హర్షాతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయి.

**పెండింగ్ కేసుల పరిష్కారం కోసం** రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో పెండింగ్ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని , వాటి పరిష్కారం కోసం, సత్వర న్యాయం కోసం కొత్త కోర్టులు మరియు అదనపు కోర్టు లను ఏర్పాటు చేసేందుకు న్యాయశాఖ ప్రత్యేక చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా పెండింగ్ కేసుల సంఖ్య ఆధారంగా 2026-2027 ఆర్థిక సంవత్సరంలో హైకోర్టు రిజిస్ట్రార్( పరిపాలన విభాగం) ప్రతిపాదించిన 96 కొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గ సమావేశం ఆమోదముద్ర వేసింది. కొత్త మరియు అదనపు కోర్టు ల్లో విధి నిర్వహణ కోసం 1730 పోస్టులు సృష్టించుటకు కూడా ఆమోద ముద్ర వేయడం జరిగింది.

**ఉమ్మడి జిల్లాలో 21 కోర్టుల ఏర్పాటు** ఉమ్మడి కర్నూలు జిల్లా లోని వివిధ నియోజకవర్గాల పరిధిలో 21 కొత్త మరియు అదనపు కోర్టు లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో రెండు అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టులు, రెండు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులు,17 జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 12 జిల్లా సెషన్స్ జడ్జి కోర్టులలో భాగంగా ఉమ్మడి జిల్లాలో కర్నూలులో 8వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు, నంద్యాలలో 9వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా మంజూరైన 25 సీనియర్ సివిల్ జడ్జి కోర్టులలో భాగంగా, ఉమ్మడి జిల్లా పరిధిలో ఆదోనిలో ఒకటవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఎమ్మిగనూరులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయనున్నారు. జూనియర్ సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుల ఏర్పాటు లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 59 కోర్టుల్లో, ఉమ్మడి కర్నూలు జిల్లా కు 17 కోర్టులు మంజూరు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇందులో ఆదోనిలో మూడవ అదనపు సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, ఆళ్లగడ్డలో ఒకటవ, ఆలూరు లో ఒకటవ, ఆత్మకూరులో ఒకటవ, బనగానపల్లెలో ఒకటవ, డోన్ లో రెండవ, కర్నూలులో 5,6,7,8 వ అదనపు కోర్టులు, నందికొట్కూరులో ఒకటవ, నంద్యాలలో 2,3,4 అదనపు సివిల్ జడ్జి కోర్టులు, పత్తికొండలో ఒకటవ, ఎమ్మిగనూరులో ఒకటవ అదనపు సివిల్ జడ్జి కోర్టులు ఏర్పాటు కానున్నాయి. కాగా శ్రీశైలంలో కొత్తగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేస్తున్నారు. పెండింగ్ కేసుల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు - రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నిర్దేశించిన ప్రకారం ఏ కేసు కూడా ఐదు సంవత్సరాలకు మించి పెండింగ్ లో ఉండరాదు. రాష్ట్రంలో పెండింగ్ కేసుల సంఖ్య 01-01-2019 నాటికి 5,38,020 ఉండగా, ఈ సంఖ్య 01-01-2025 నాటికి 8,93,993 కు చేరింది. కానీ కోర్టుల సంఖ్య మాత్రం ఈ కాలంలో 636 నుండి 660 కి మాత్రమే పెరిగింది. దీంతో పెండింగ్ కేసుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ఆర్థిక శాఖ 2026-27 కు గాను 100 కోర్టులు ఏర్పాటు చేయుటకు సమ్మతి తెలిపింది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జ్యుడీషియల్ జిల్లాలతో పాటు, రాబోయే కొత్త జ్యుడీషియల్ జిల్లాలలో 172 క్రొత్త మరియు అదనపు కోర్టులు ఏర్పాటు చేసేందుకు హైకోర్టు రిజిస్ట్రార్ (పరిపాలన) వారు ప్రతిపాదన పంపించారు. ఇందులో 96 కోర్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు 21 కొత్త కోర్టులు మంజూరు కావడంతో పెండింగ్ కేసుల పరిష్కారంతోపాటు, సత్వర న్యాయ సేవలు సులభతరం గా అందనున్నాయి. రాష్ట్రంలో 96 కోర్టులు, 1730 పోస్టులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రివర్గ సహచరులకు, హైకోర్టుకు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్గిపెట్టె మీద సూక్ష్మ చిత్రాలతో రామాయణం







**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 27 ( నంది పత్రిక )** నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని చిన్న అగ్గిపెట్టె మీద మైక్రో పెన్నుతో, మైక్రోబ్రష్ లతో వాటర్ కలర్స్ పెయింటింగ్స్ తో మూడు గంటల సమయంలోనే రామాయణం లోని ప్రధాన ఘట్టాలు వేసారు. కేవలం రెండు ఇంచెస్ పొడవు, రెండున్నర ఇంచెస్ వెడల్పు గల అగ్గిపెట్టె పై (ఇంచెస్ అంటే అంగుళాలు)ఆయన ఉహాలో మె దిలే రామాయణం లోని ప్రధాన అంశాలు వేసానని తెలిపారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ నేను వేసిన ఈ చిత్రం లో శ్రీరాముని జననం నుండి సీతా దేవి అగ్ని పరీక్ష వరకు వుంటుంది. సాక్షాత్ శ్రీ మహావిష్ణువే త్రేత యుగంలో శ్రీరాముడిగా దశరథ మహారాజుకు, కౌసల్య కు జన్మించారు. శ్రీరాముడు సత్యవంతుడు, దయామయుడు, పురు షోత్తముడు, పరాక్రమవంతుడు, ఆదర్శ ప్రాయుడు, పితృ వాక్యపరిపాలకుడు. తండ్రి మాట కోసం 14 ఏళ్ళు వనవాసం చేసిన ఆదర్శ కుమారుడు. ఏకపత్ని వ్రతుడు. సోదరులను ఎంతో ఆప్యాయంగా చూసుకునేవాడు. ప్రజలను కన్న బిడ్డలాగ చూసుకునేవారు. శ్రీరామచంద్రుడు ధర్మ మార్గాన్ని ఆచరిస్తారు కాబట్టి అందరికి ఆదర్శప్రాయుడు. అందుకే రామాయణం గురించి ఎన్ని సార్లు విన్న, రామాయణం గురించి ఎన్ని సార్లు బొమ్మలు వేసిన తనివి తీరదు. నేను వేసిన ఈ చిత్రం లో దశరథ మహారాజుకు ముగ్గురు భార్యలు కౌసల్య, సుమిత్ర, కైకేయి వారు తమ పిల్లలైన రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులను ముద్దాడు తున్నట్లు, రామ, లక్ష్మణులు విశ్వామిత్రుని దగ్గర శిష్యరికంలో వున్నట్లు, యజ్ఞం భంగం చేస్తున్న రాక్షసులను రామలక్ష్మణులు సంహారిస్తున్నట్లు, అహల్య శాప విమోచన, రాముడు శివ ధనుస్సు విరిచినట్లు,సీతారాముల కళ్యాణం, తండ్రి దగ్గర సెలవు తీసుకొని వనవాసం వెళుతున్న రామ, లక్ష్మణ, సీతమ్మ, రాముని పాదరక్షలు తీసుకుంటున్న భరతుడు, రామునికి జింకను చూపిస్తున్న సీతమ్మ, మారు వేషంలో రావణుడు, సీతాదేవిని అపహారించి పోతున్నప్పుడు సీతమ్మ కాపాడుట కోసం జటాయువు అనే పక్షి అడ్డం వస్తే దాన్ని రెక్కలు రావణుడు నరుకుతున్నట్లు, రామునికి ప్రేమతో పళ్ళు తినిపిస్తున్న శబరి,వాలి సంహారం, సీతమ్మ జాడ కోసం హనుమంతుడు ఆకాశంలో పోతున్నట్లు, సీతా దేవి ఇచ్చిన చూడామణిని హునుమ తీసుకున్నట్లు, లంకా దహనం, కుంభకర్ణుడు, ఇంద్రజిత్తులతో యుద్ధం చేస్తున్న రామలక్ష్మణులు, యుద్ధంలో మూర్ఛ పోయిన లక్ష్మణుడు, సంజీవ పర్వతం తెస్తున్న హనుమాన్, రామ రావణ యుద్ధంలో రావణుడి సంహారం, అగ్ని పరీక్షలో మహా సాధ్వి సీతమ్మ వున్నట్లు ఇలా ఇన్ని ప్రధాన ఘట్టాలను చిన్న అగ్గిపెట్టె పై వేసాను. శ్రీరాముని మీద వున్నా భక్తితో ఈ చిత్రం వేసాను. భక్తులందరికి ఆ రామయ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. అందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు. జై శ్రీరామ్... జై జై శ్రీరామ్.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 27 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బైరమల్ స్ట్రీట్ అమ్మవారి శాల సమీపంలో అయ్యప్ప స్వీట్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాల్లో ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని ప్రసిద్ధ ఆంజనేయస్వామి దేవస్థానంలో జరిగిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పూజలు, తీర్థప్రసాద వితరణలో ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ శ్రీరామచంద్రుని ఆశీస్సులు నంద్యాల ప్రజలందరిపై ఉండాలని, పట్టణం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, అనుపూర్ ఈశ్వర్ , బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా, జాకీర్ మరియు ఆంజనేయ దేవస్థానం చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , వాకా వరప్రసాద్ యాదవ్ స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## గురప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రూ.3 కోట్ల నిధులు నేతలకు బీజేపీ నేతల ధన్యవాదాలు



**పోరుమామిళ్ల మార్చి 27 (నంది పత్రిక):** వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని గురప్ప గారి పల్లిలో వెలసిన శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 3 కోట్ల భారీ నిధులు మంజూరు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మండల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర, జిల్లా కార్యదర్శి పల్లంశెట్టి పండరి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం అభివృద్ధి చెందేందుకు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని వారు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ ఇంచార్జి రితేష్ రెడ్డి తదితర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ మద్దిమాను గురప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ, ఆలయం మరింత అభివృద్ధి చెంది భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందాలని ఆకాంక్షించారు.

## జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి :

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 27నంది పత్రిక** విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని మార్చి 28వ తేదీన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ముఖ్యంగా ఉపాధి, విద్య, ఆరోగ్యం, పింఛన్లు, సౌకర్యాల కొరత, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించి అర్జీలను స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమం జిల్లా కేంద్రంలోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో మార్చి 28వ తేదీ ఉదయం 10.00 గంటల నుండి నిర్వహించబడుతుందన్నారు. కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు హాజరై, వచ్చిన అర్జీలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు తమ సమస్యలకు సంబంధించిన అవసరమైన పత్రాలతో హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రభుత్వ సేవలు అందరికీ సులభంగా చేరేలా చేయడం, ప్రత్యేక వర్గాల సమస్యలను వేగంగా పరిష్కరించడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.

**కర్నూలు నంది పత్రిక...** విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూల్ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**వాహనాల తనిఖీలు** అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన** ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.

**రహదారి భద్రత నిబంధనలు** రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

**రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు** మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.



## కేంద జలశక్తి శాఖ కార్యదర్శిని కలిసిన కలెక్టర్.



భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు, హనుమకొండలో హరిత కాకతీయ హోటల్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు జల వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణపై చర్చించారు.

# వైభవంగ రాములోరి కళ్యాణోత్సవము





### ఘనంగా శ్రీరామనవమి పండుగ వేడుకలు
### యనకండ్లలో రాములోరి కళ్యాణవేడుకల్లో
### మంత్రి బీసీ జనార్ధనరెడ్డి దంపతులు

**బనగానపల్లె, మార్చి 27నందిపత్రిక** శ్రీరామ నవమి సందర్భంగా రామలయాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఉదయం నుండే భక్తులు సీతా రాములను దర్శించుకున్నారు. బనగానపల్లె,కోవెలకుంట్ల చుట్టుపక్కల గ్రామాలలో,వాడవాడలా శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పండుగ వేడుకల్ని ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. జగధబిరాముడు శ్రీరామనవమి వేడుకలు వాడవాడలా అత్యంత ఉత్సహంగా జరుపుకోవడంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. శ్రీరామనవమి సందర్భంగా రామలయాల్లో కోదండరాముని కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించటం సంప్రదాయగా వస్తోంది. ఈ ఏడాది కూడా ఆ కల్యాణ రాముని కల్యాణోత్సవం పలు ఆలయాల్లో కనులపండువుగా, కమనీయంగా, రమణీయంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. బనగానపల్లె మండలంలోని ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్వగ్రామమైన ఎనకండ్లలో శ్రీ రామాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డిలు రాములోరి కళ్యాణానికి పెళ్లి పెద్దలుగా వ్యవహరించి అత్యంత వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు.పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం,బోయపేట శ్రీ రామస్వామి దేవస్థానం, బుడగజంగాల కాలనీ రామాలయంలో, నాయి బ్రాహ్మణపేటలో, నందవరం, యాగంటిపల్లె,యనకండ్ల, పలుకూరు, టంగుటూరు,సాదుకొట్టం, గ్రామాల్లోని శ్రీ సీతారాముల ఆలయాల్లో రాములోరి కల్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిగాయి. సీతారాముల ఆలయాల్లో ఉదయం నుండి శ్రీ సీతారామస్వామికి విశేష పూజలు నిర్వహించారు. పూజలనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం కన్నులపండువగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పాటించి కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతికి పూజ, వృద్ధి అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవాచనం, కంకణపూజ, యజ్ఞోపవీత పూజ, నూతన వస్త్ర సమర్పణ, వరపూజ, ప్రవర పఠన, మాంగల్య పూజ, శ్రీ సీతాదేవికి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తకంగా సాంప్రదాయబద్ధంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆయా ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. అనంతరం ఆలయాల్లో భక్తులకు అన్నదాన వితరణ చేపట్టారు.సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్కభజనలు, కోలాటాల మధ్య ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి.

## అర్పనపల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణం..కోలాటంతో సీతా రాముల ఊరేగింపు.



**కేసముద్రం, మార్చి 27(నంది పత్రిక):** అర్పణపల్లి శ్రీరామలింగేశ్వర గుడిలో శుక్రవారం సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా, కమనీయంగా, రమణీయంగా నిర్వహించారు. సత్యానికి, ధర్మానికి నిలువెత్తు నిదర్శనమైన శ్రీరామచంద్రుడు. లోక నాయకుడైన సీతారాముల కళ్యాణ వేడుకను తిలకించిడానికి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోలాటంతో ఊరేగింపు చేసి స్వామి వారి కళ్యాణ వేడుకను కన్నుల విందుగా వీక్షించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రాసన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ వీరస్వామి, వార్డ్ సభ్యులు సింగని సారమ్మ, గంధసిరి సంతోష్, చీర బుచ్చివీరం, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, కారోబార్ కందల రమేష్, పూజారి రాఘవేంద్ర చారి, ఆలయ కమిటీ చైర్మన్ చీర రామకృష్ణ, బబ్బురు సతీష్, గుండెల యాదగిరి, మొగిలి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్దలు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇబ్బంది కలిగించే ఆక్రమణలను వెంటనే గుర్తించి తొలగించాలి





### ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన ఆస్తులను, రహదారులను ఆక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక
### జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

**పెనుగొండ బ్యూరో చీఫ్ : మార్చి 27, నంది పత్రిక** జిల్లాలో గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా సౌకర్యాల విస్తరణపై జిల్లా యంత్రాంగం దృష్టి సాధించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.

పెనుగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని చెరుకువాడలో చిల్డ్రన్ పార్క్ మరియు రైతు బజార్ నిర్మాణాల కోసం అనువైన స్థలాలను శుక్రవారం ఆయన సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే ఆక్రమణలను వెంటనే గుర్తించి తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన భూములు, రహదారులు, చెరువులు, శ్మశానాలు మరియు ఇతర ప్రభుత్వ స్థలాలపై ఎవరైనా అక్రమంగా ఆక్రమణలు జరిపితే వాటిని కఠినంగా తొలగించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పార్కుల ఏర్పాటు వల్ల ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం, విశ్రాంతి మరియు వినోదం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఆటలు ఆడేందుకు, శారీరక వ్యాయామం చేసేందుకు అనువైన స్థలం లభించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానం అలవడుతుందని తెలిపారు. అలాగే పిల్లలలో సామాజిక పరస్పర చర్యలు పెరిగి, సమాజంలో బంధాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. రైతు బజార్ల ప్రాముఖ్యతను వివరిస్తూ, రైతులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశం రైతు బజార్ల ద్వారా లభిస్తుందని తెలిపారు. దీని ద్వారా మధ్యవర్తుల ప్రభావం తగ్గి, రైతులకు సరైన ధర లభిస్తుందని చెప్పారు. వినియోగదారులకు తాజా కూరగాయలు, పండ్లు సరసమైన ధరలకు అందుబాటులోకి వస్తాయని, తద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన వివరించారు.

**రామేశ్వర స్వామి దేవస్థానం దర్శించుకున్న జాయింట్ కలెక్టర్** తొలుత ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆచంట రామేశ్వర స్వామి దేవస్థానం ను జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, దర్శించుకున్నారు. పూజారులు ఆలయ మర్యాదలతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంలో తహసీల్దార్ అనిత కుమారి, పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ, సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాస్ శాస్త్రి, కటికిరెడ్డి నానాజీ, ఆర్.సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం మహోత్సవం.

### పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న దంపతులు.





**కేసముద్రం, మార్చి 27(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని రేకులతండాలో శుక్రవారం శ్రీహనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ దివ్య కళ్యాణ మహోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బానోత్ శ్రీను దంపతులు, భూక్యా నరేష్ దంపతులు, బోడ బాలు దంపతులు, బానోత్ వీరు దంపతులు, బానోత్ మహేష్ దంపతులు, తేజావత్ మహేష్ దంపతులు, బానోత్ భద్రు దంపతులు, గణేష్ దంపతులు, భీమన్న దంపతులు, వెంకన్న, సేవల్, తరుణ్, దుర్గ ప్రసాద్, నితిన్ తదితరులు పాల్గొన్నారు

# కల్వాలలో కన్నుల పండుగలా సీతా రాముల కళ్యాణ మహోత్సవం.






**కేసముద్రం, మార్చి 27(నంది పత్రిక):** కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో కన్నుల పండుగలా నిర్వహించారు. అంతకుముందు సీతా రామ, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య దంపతులు, కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి దంపతులు,

వార్డు సభ్యులు లింగాల పిచ్చయ్య, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాందాటి వెంకట్ రెడ్డి, ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ముప్ప రవి,

బొగ్గుల చంద్రం, పెరటి వెంకట్రాం నర్సయ్య, సామల దిలీప్, మూల పెద్ద వెంకట్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే చేసిన పంట నష్టపరిహారం డబ్బులు వెంటనే చెల్లించాలి.

### ఎంసిపిఐయూ ఆధ్వర్యంలో ఎంఎల్ఏకు వినతి పత్రం అందజేత.



**కేసముద్రం, మార్చి 27(నంది పత్రిక):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025లో ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ అధికారుల ద్వారా సర్వే చేయించిన పంటల నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి విచ్చేసిన మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కు ఎంసిపిఐయు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో కంచ వెంకన్న మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఖరీఫ్ పంటల సమయంలో విపరీతమైన వర్షాల మూలంగా వరదలు వచ్చి పంటలు మునిగిపోవడం, కొట్టుకు పోవడం, దెబ్బతినడంతో పంటలు పనికిరాకుండా పోయాయి. నష్టపోయిన పంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ అధికారుల ద్వారా సర్వేలు చేయించారని, కానీ ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. పలుమార్లు రైతాంగం పక్షాన అనేక రూపాలలో ఆందోళనలు నిర్వహించామని, మీడియా ద్వారా కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. కానీ ఇప్పటివరకు నష్ట పరిహారమును రాష్ట్ర ప్రభుత్వము ఇవ్వలేదని, రైతాంగానికి వెంటనే నష్ట పరిహారం డబ్బులు వచ్చే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.వెంకన్న, ఉప్పలయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.





## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి. దళారుల చేతుల్లో మోసపోవద్దు: ఎమ్మెల్యే మురళి నాయక్.

**కేసముద్రం, మార్చి 27(నంది పత్రిక):**తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన మొక్కజొన్న పంటను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ ఎంఎల్ఏ డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయించే రైతులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, విక్రయాలలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న చివరిగింజ వరకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని, రైతులు తమ పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని కోరారు. రైతన్నలకు అండదండగా వారి వెన్నంటి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. మండలంలో మొక్కజొన్న కోతలు ఇప్పుడే ఎక్కువయ్యాయని, రైతులు తొందరపడకుండా తమ పంటలను ఇంటి దగ్గరే ఆరబెట్టుకొని మార్కెట్ కు తీసుకురావాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. అంతేకాకుండా మండలంలో మరికొన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంఎల్ఏకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మురళీ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, కౌన్సిలర్ బానోత్ విజయ భద్రు నాయక్ లను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిఏసిఎస్ పర్సన్ ఇంఛార్జ్ ప్రవీణ్ లు శాలువాలతో సన్మానించారు. కొనుగోలు కేంద్రాలకు మొక్కజొన్నలు తీసుకువచ్చే రైతులు తమ సరుకులను నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నాయో లేదా అని చూసుకోవాలని, సరుకులు అమ్మకానికి తెచ్చే ముందు తేమ శాతం 14 కంటే తక్కువగా ఉండేలా, తాలు, కల్తీ, పొట్టు, మట్టి పెడ్డలు, ఇతర పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే నాణ్యత పెరిగి ఆశించిన ధర రావడానికి అవకాశం ఉంటుందని, రైతులు తమ వెంట రైతు ఫోన్ నెంబర్ లింక్ ఉన్న ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంక్ పాస్ పుస్తకం, ఎంఏఓ లేదా ఏఈఓ ధృవీకరణ పత్రం(టోకెన్) తీసుకురావాలని, అంతకుముందు పంట తీసుకువచ్చే రైతు పేరు రైతు సమగ్ర సమీకరణ నివేదికలో నమోదై ఉండాలని, లేనివారు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని రైతులను వ్యవసాయాధికారులు, పిఏసిఎస్ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్, సీనియర్ నాయకులు దశ్రు నాయక్, నీలం దుర్గేష్, చిలువేరు సమ్మయ్య గౌడ్, బండారు వెంకన్న, బండారు దయాకర్, ముదిగిరి సాంబయ్య, ప్రభురాణి, మార్కెట్ డైరెక్టర్ లు అయుబ్ ఖాన్, యాదగిరి, వసంత రావు, వీరన్న, కొట్టం రాము, కౌన్సిలర్ లు ధారావత్ కిషోర్, తరాల వీరేష్ యాదవ్, ఆత్మ డైరెక్టర్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వర రావు, వ్యవసాయాధికారి వెంకన్న, పిఏసిఎస్ ధన్నసరి సిఈఓ గోపాల మల్లారెడ్డి, మార్కెట్ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



**జూపాడుబంగ్లా :మార్చి: 27: (నంది పత్రిక)** మండల పరిధిలోని కనకయ్య కొట్టాల గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీతారామచంద్రస్వామి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి , మిడుతూర్ మండల టిడిపి కన్వీనర్ రమేష్ రెడ్డి, కడియం పుల్లన్న యాదవ్, హాజరై ప్రజలకు నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహంకాళి గురువయ్య జంపాల నారాయణ, కొత్తపేట నారాయణ, సిద్దయ్య గ్రామ ప్రజలు



# భక్తిశ్రద్ధలతో క్రీస్తు సిలువ మార్గం కార్యక్రమం



**కొత్తపల్లి - నంది పత్రిక :** ఈస్టర్ పర్వదినం పురస్కరించుకొని మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో శుక్రవారం ఆర్సీఎం సంఘం ఫాదర్ బెర్నాడ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో యేసు క్రీస్తు సిలువ మార్గం కార్యక్రమం. నిర్వహించారు. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ, పాటలు పాడుచూ, సిలువను మోస్తూ గ్రామంలోని వీధుల వెంట భక్తి శ్రద్దలతో ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈస్టర్ పర్వధినం కన్నా ముందు వారంలో యేసుక్రీస్తూ సమస్త మానవాలి కోసం సిలువలో పొందిన శ్రమలను, మానవుల పాపకోసం సిలువలో పొందిన మరణాన్ని గుర్తుచేసుకుంటూ ఈ సిలువ మార్గం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్సీఎం సంఘకాపరి జయన్న. సిఎస్ఐ సంఘస్తులు పాల్గొన్నారు.



# బిల్లలాపురం .. సమస్యల వరం





## గ్రామం లో పడకవేసిన పారిశుధ్యం శిథిలావస్థలో ఉన్న పశువుల ఆసుపత్రిలిలి శుభ్రపరచని నీళ్ళ ట్యాంక్ డ్రైనేజీ లో మంచి నీటి పైప్

**నంద్యాల రూరల్, మార్చి27(నంది పత్రిక):-** నంద్యాల మండలంలోని బిల్లలాపురం గ్రామం సమస్యలకు నిలయం.గ్రామంలోకి ప్రవేశంలోనే రోడ్డు పై మురుగు దర్శనం ఇస్తుంది. అయితే గ్రామంలో ప్రతి రోజూ రోడ్డు పై ప్రజలు,పిల్లలు ప్రయాణం సంచరిస్తుంటారు.గతంలో ఇదే మురికి నీటిలో కొందరు కింద పడి ప్రమాదాలకు గురయ్యారు. అయితే ఇటీవల మంత్రి మరియు కలెక్టర్ గ్రామంలో పర్యటించారు. పర్యటన నిమిత్తం అధికారులు తాత్కాలిక చర్యలు తీసుకున్నారు.దీంతో గ్రామంలో రోడ్డు పై మురికి నీరు అధికారుల దృష్టికి పోలేదు.పర్యటన మరుసటి రోజు ఉదయం నుంచి మళ్ళీ మురుగు నీరు దర్శనం ఇచ్చింది.దీంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



**ఈ రోడ్డు పై ఉన్న ఈ మురికి నీటికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.** శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పశువుల ఆసుపత్రి గ్రామంలో పశువుల ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుంది. అయితే గ్రామంలో చాలా మంది రైతులు పాడి పశువుల పై ఆధారపడి జీవిస్తున్నారు. దీంతో అప్పటి ప్రభుత్వం గ్రామంలో ప్రభుత్వ పశువుల ఆసుపత్రి నిర్మించింది.అయితే ఆసుపత్రి నిర్మించి చాలా సంవత్సరాల అయింది.దీంతో ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుంది.ఆసుపత్రిలోని పై కప్పు కింద పడి భయాందోళనకరంగ మారింది.దీన్ని స్థానంలో నూతన ఆసుపత్రి నిర్మాణం చేపాట్టాలని గ్రామంలోని పాడి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**డ్రైనేజీ లో మంచి నీటి పైప్ లైన్** గ్రామంలోనీ కొత్త యస్సీ కాలనీ సమీపంలో వాటర్ ట్యాంక్ నిర్మించారు.అయితే ట్యాంక్ సమీపంలోనే ఉన్న డ్రైనేజీ కాలువలో మంచి నీటి పైప్ లైన్ వుంది.అధికారులు చూసినప్పటికి పట్టించుకోవడం లేదు.పైప్ లైన్ ద్వారా నీరు చాలా మంది గృహ అవసరాలకు వినియోగిస్తారు. అయితే నీటి పైప్ లైన్ లో నీళ్ళు వాసన రావడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**శుభ్రపరచని నీళ్ళ ట్యాంక్** గ్రామంలో రెండు మంచినీటి ట్యాంకులు ఉన్నాయి. వీటిని శుభ్రపరిచి దాదాపు నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు శుభ్రపరచలేదు. దీంతో ట్యాంక్ లో నుంచి వస్తున్న నీరు అపరిశుభ్రంగాను మరియు వాసన వస్తున్నాయి. అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. గ్రామంలోని అధికారులు ఉన్నారా లేరా అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. దీంతో గ్రామ ప్రజలు శుభ్రంగా లేని నీటిని వినియోగించుకోవడానికి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు మరియు ట్యాంకుల యొక్క శుభ్రతను పర్యవేక్షించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.




# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**కొత్తపల్లి - నంది పత్రిక '** శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా మండలంలో శుక్రవారం ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్వదినంను పురస్కరించుకొని మండలంలోని ఎదురుపాడు, కొత్తపల్లి, బావాపురం గ్రామాలలోని రామాలయాల్లో, ఆంజనేయస్వామి ఆలయాల్లో సీతారాములు కళ్యాణ కార్యక్రమాలు ఆయా గ్రామాల ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొత్తపల్లె గ్రామంలో వెలసియున్న శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారికి అభిషేక పూజలు కుంకుమార్చన ఆకు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం గ్రామ పురోహితులు యాదవేని లక్ష్మీ నరసయ్య శర్మ గ్రామ పెద్దల సమక్షంలో కనుల పండుగు జరిపించారు. అదేవిధంగా ఎదురుపాడు గ్రామంలో శ్రీరామాలయంలో ఆలయ పురోహిడుతులు బాణాల రాంమోహన్, హరికృష్ణలు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. విశేష పూజల అనంతరం జిలకర్రబెల్లం కార్యక్రమం, మంగళ్యాధారణ కార్యక్రమం, తలంబ్రాల కార్యక్రమంలో కళ్యాణం కమణీయంగా సాగింది. అదేవిధంగా బావపురం గ్రామంఓల పల్లకిలో సీతారాముల విగ్రహాలను పల్లకిలో వేయించింప చేసి గ్రామ నలుమూలల ఊరేగింపు చేశారు.



# మహానంది క్షేత్రంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం





## నేత్రపర్వంగా గ్రామోత్సవం

**మహానంది,మార్చి 27 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి శ్రీరామ నవమి పురస్కరించుకొని క్షేత్రంలో వెలిసిన శ్రీ సీతా సమేత కోదండ రామ,లక్ష్మణ,హనుమంత స్వామివారి మూలమూర్తులకు ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించారు. అలంకార మండపంలో సీతారాముల ఉత్సవమూర్తులను వేద పండితులు,అర్చకులు ప్రత్యేక అలంకరించి,హారతి పూజలు నిర్వహించారు.పూజలు అనంతరం ఊరేగింపుగా కళ్యాణ మండపంలోకి చేర్చారు.వేద పండితుల వేద మంత్రోచ్ఛారణ మధ్య సీతారాముల కల్యాణం కమనీయంగా సాగింది.ముందుగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనము, పీఠార్చన, కంకణాధారణ, యజ్ఞోపవీత సమర్పణ, ప్రత్యేక అలంకారాలు,విశేష పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.సాయంత్రం హనుమద్వాహనంపై శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామ స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.శ్రీరామనవమి కళ్యాణానికి బెంగళూరు వాస్తవ్యులు నారాయణ ప్రసాద్ కవిత దంపతులు సహకరించారు.వీరితో పాటు

ప్రముఖ దాతలైన వారణాసి రామ్మోహన్ రావు విజయలక్ష్మి దంపతులు,అవ్వారు గౌరినాథ్ సరస్వతి దంపతులు వందలాది మంది భక్తులు పాల్గొని సీతాకళ్యాణమును చూచి తరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు,దేవస్థానం అధికారులు సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# ప్యాపిలిలో హోరాహోరీగా బండలాగుడు పోటీలు:



**నందిపత్రిక -ప్యాపిలి** ప్యాపిలి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి బండలాగుడు (ఎద్దుల లాగుడు) పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా ముగిశాయి. క్రీడాకారులు తమ వృషభ రాజములతో తలపడి, పౌరుషాన్ని చాటుతూ బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పోటీల అనంతరం విజేతలకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, దాతలు బహుమతులను ప్రదానం చేశారు.ప్రథమ బహుమతి ఎస్.వి.టి టమోటా మార్కెట్ సౌజన్యంతో గోవిందవాడ (గుంతకల్ మండలం) జట్టు కైవసం చేసుకుంది. ద్వితీయ బహుమతి చల్లా నాగరాజు సహకారంతో వెంకన్న పల్లె (గుత్తి మండలం) గెలుచుకుంది. తృతీయ బహుమతి బోరెడ్డి పుల్లారెడ్డి మరియు గడ్డం భువనేశ్వర్ రెడ్డిల తరపున తుగ్గలి గ్రామం తుగ్గలి మండలం విజేతగా నిలిచింది.నాల్గవ బహుమతి అనుమరాజు బ్రదర్స్ సౌజన్యంతో గోవిందవాడ గ్రామం గెలుచుకుంది.ఐదవ బహుమతి ఖాజా పీర్ అందజేయగా, పులికొండ గ్రామం విజయం సాధించింది.ఆరవ బహుమతి నులక పెద్దరాజు సహకారంతో పులికొండ గ్రామం కైవసం చేసుకుంది.ఏడవ బహుమతి రామ్మోహన్ యాదవ్ అందజేయగా, ప్యాపిలి మండలం పి.ఆర్ పల్లి గ్రామం విజేతగా నిలిచింది.ఎనిమిదవ బహుమతి సరాఫ్ మధుసూదన్ సహకారంతో ప్యాపిలి గ్రామం గెలుచుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ఆదరించడం, రైతు సోదరులను ప్రోత్సహించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్రీడాకారులను ఆర్థికంగా ప్రోత్సహించిన దాతలను గ్రామస్తులు మరియు నిర్వాహక కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. గెలుపొందిన జట్లకు నిర్వాహకులు అభినందనలు తెలియజేసారు.

# శ్రీ కోదండరామస్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి





**కడప ఒంటిమిట్టచీఫ్ బ్యూరో ,మార్చి 27:నంది పత్రిక** వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి శుక్రవారం రాత్రి ఒంటిమిట్ట లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కోదండరామస్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న కలెక్టర్ కు ఆలయ అర్చకులు, అధికారులు సాంప్రదాయ బద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.దర్శనానంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, రానున్న ఉత్సవాల నేపథ్యంలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు ఉండాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# వైభవంగా చల్లగిరిగెల రామస్వామి కళ్యాణ మహోత్సవం టిడిపి నేతలు ఘనంగా సత్కారం




**పోరుమామిళ్ల, మార్చి 27 (నంది పత్రిక ):**వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం చల్లగిరిగెల గ్రామంలో శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వైభవంగా రామస్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ ప్రత్యేక వేడుకకు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి, కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, రోడ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు తదితర ప్రముఖులు హాజరై, భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఘన స్వాగతం పలికి, పూర్ణకుంభ పూజలు, శాస్త్రోక్త పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో ప్రధాన అతిథులను ఘనంగా సత్కరించడం జరిగింది.రిథీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, చల్లగిరిగెల గ్రామంలోని శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ సమేత ఈ ఆలయం వేల సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగి ఉందని, కలియుగ ఆరంభంలో పాండవుల మనవడు జనమేజయ మహారాజు ప్రతిష్ఠించిన పవిత్ర క్షేత్రం అని వివరించారు. ఆయన ఈ ఆలయానికి దక్షిణ ముఖద్వారం ఉండటం విశేషమైన ప్రత్యేకత అని గుర్తుచేశారు.కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు, స్థానికులు ఈ ఘన వేడుకను సందర్శించి, ఆలయ ప్రసాదాలను స్వీకరించి, ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆలయ పరిరక్షణ, భక్తుల మనోభావాల పరిరక్షణలో తమ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ మహోత్సవం ద్వారా చల్లగిరిగెల గ్రామంలో భక్తి, సాంప్రదాయ పట్ల స్థానికుల గౌరవాన్ని, ఆలయ ప్రాచీన చరిత్రను, మరియు ప్రాంతీయ రాజకీయ నాయకుల ప్రాముఖ్యతను ఒకే వేదికపై ప్రతిబింబించిందని చెప్పవచ్చు.

# అహోబిలంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా విశేష తిరుమంజనం

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 27 నంది పత్రిక**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామ సన్నిధిలో శ్రీ భూమి, నీలా సమేత శ్రీ ప్రహ్లాద వరదస్వామికి శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులకు వేద పండితులు నవ కలశ తిరుమంజనం (అభిషేకం) వైభవంగా నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ స్వామివారికి విశేష సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు.సాయంత్రం విశేష అలంకరణతో స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించారు







# రామాపురంలో నవమి వేడుకలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 28:** నంద్యాల జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న రామాపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కిసాన్ మోర్చా అధ్యక్షులు డొల్లు రామకృష్ణ బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సీతారాముల కల్యాణాన్ని తిలకించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శ్రీరాముడు జీవితాన్ని. ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన ధర్మ మార్గంలో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెల సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా భారతీయ జనతా పార్టీ పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధి కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టారని బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. అనంతరం గ్రామ కిసాన్ మోర్చా అధ్యక్షులు డోల్లు రామకృష్ణ,ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి సహకారంతో రామాపురం గ్రామంలో ముగ్గుల పోటీలు, ట్రాక్టర్ రివర్స్ పందేలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మొలక మధు, భాస్కర్,రామిశెట్టి వెంకటయ్య,మద్దిలేటి, రమణయ్య, డొల్లు శంకరయ్య, బేరి హరిబాబు, డోల్లు రామకృష్ణారావు, నీలకంఠం శ్రీకాంత్, గాజుల వెంకటేష్, సాయి అన్నగారి రామకృష్ణ గండూరి సుభాష్, డోల్లు మహేష్,బింగి వెంకటేష్, ఎర్రంమోహన్, గండూరి వెంకటరమణ, చాకలి ఎల్లయ్య వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు



# అమ్మిరెడ్డి నగర్ లో ఘనంగాశ్రీ రామ నవమి కళ్యాణ వేడుకలు





**ఆళ్లగడ్డ (దొర్నిపాడు) మార్చి 27 నంది పత్రిక** దొర్నిపాడు మండలంలోని అమ్మిరెడ్డి నగర గ్రామంలో శ్రీరామనవమి పండుగ ను పురస్కరించుకొని పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు, వేడుకల్లో భాగంగా మహిళల కోలాటం సీతారాముల ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవాలను కుల మత రాజకీయాలకు అతీతంగా పండగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు, సీతారాములకల్యాణ మహోత్సవంలో ఆళ్లగడ్డనియోజక వర్గ తెలుగు దేశం పార్టీసీనియర్ నాయకుడు. భార్గవ రామ్ నాయుడు పాల్గొన్నారు. ఆలయం చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు స్వామివారిని దర్శించుకున్న ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు గ్రామస్థులు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రన్ని ప్రారంభించారు, గ్రామంలో ఉన్నా సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారుఅనంతరం శ్రీ రామ నవమి వేడుకల్లో. భాగంగా గ్రామ పుర విధుల గుండా పల్లకి మహోత్సవం కోలాటం కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమం లో.యస్ ఐ శ్రీకాంత్, చక్రవర్తినాయుడు.లక్క మారుతీ రెడ్డి. నెక్కంటి సురేష్. లక్కు చంద్రశేఖర్ రెడ్డి కోదండరామయ్య, నరసారెడ్డి భాస్కర్ రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు





# మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తితో కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ

## - మొక్కజొన్న రైతులకు భారీ ఊరట దిశగా కీలక ప్రయత్నం



**అమరావతిచీఫ్ బ్యూరో , మార్చి 27:నంది పత్రిక** రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా వెంటనే చర్యలు చేపట్టారు. 2025–26 రబీ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4.83 లక్షల హెక్టార్లలో సాగు జరిగి 37 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి నమోదైనప్పటికీ, మార్కెట్ ధరలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని మంత్రి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర అవసరాల నిమిత్తం రైతులు తక్కువ ధరలకు పంటను అమ్ముకోవాల్సి వస్తోందని వివరించిన మంత్రి, ఈ పరిస్థితుల్లో తక్షణమే కేంద్రం జోక్యం అవసరమని ముఖ్యమంత్రి కి స్పష్టం చేశారు. రైతులకు న్యాయమైన ధర కల్పించాలనే లక్ష్యంతో ధర లోపం చెల్లింపు (పిడీపీఎస్ స్కీం) ను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎమ్ ఐ ఎస్) ద్వారా అమలు చేయాలని, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు 100% నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం భరించేలా చేయాలని, అలాగే ప్రస్తుత 25% పరిమితిని 100% ఉత్పత్తికి విస్తరించి, జూన్ 2026 వరకు పథకాన్ని కొనసాగించాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఒంటిమిట్టలో రామనామ స్మరణ: శేష వాహనంపై జగదభిరాముడి అభయప్రదానం!





**కడప ఒంటిమిట్ట:చీఫ్ బ్యూరో మార్చి 27 నంది పత్రిక** ఏకశిలా నగరమైన ఒంటిమిట్ట ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు రాత్రి శ్రీ కోదండరామస్వామి వారు శేష వాహనంపై పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దివ్య మంగళ స్వరూపాన్ని సాక్షాత్కరింపజేశారు.

**హారతి.. భక్త జన హారతి!**నిశీధి వేళ విద్యుత్ దీపాల కాంతులతో ధగధగలాడుతున్న శేష వాహనంపై, సీతా లక్ష్మణ సమేతుడై విహరిస్తున్న స్వామి వారిని చూసి భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు. ఇంటింటా కర్పూర నీరాజనాలు, రామనామ స్మరణలతో ఒంటిమిట్ట పురవీధులు వైకుంఠాన్ని తలపించాయి. పురవీధుల్లో అడుగడుగునా భక్తులు స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. కళాకారుల కోలాహలం – ఆధ్యాత్మిక సంరంభం వాహన సేవకు ముందు సాగిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను కట్టిపడేశాయి:

కేరళ చెండ మేళం: కేరళ వాయిద్యకారుల లయబద్ధమైన డప్పు మోతలు భక్తుల్లో ఉత్సాహాన్ని, భక్తి ఆవేశాన్ని నింపాయి.

చిన్నారుల నృత్య నీరాజనం: సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు వేసిన నృత్యాలు, ముఖ్యంగా చిన్ని కృష్ణుడి మరియు రాముడి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వారి అడుగుల్లో భక్తి పారవశ్యం ఉట్టిపడింది.కోలాటాల సందడి: మహిళా భక్తుల కోలాట ప్రదర్శనలు, భజన బృందాల కీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

**పులకించిన ఏకశిలా నగరం**వేలాదిగా తరలివచ్చిన భక్తజన సముద్రం మధ్య స్వామి వారి ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. శేష వాహనంపై విహరిస్తున్న రామయ్యను దర్శించుకోవడం వల్ల సర్వ దోషాలు తొలగి, సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఆలయ అధికారులు మరియు పోలీసులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు.





# రహదారి ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి...

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు...

## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...





**కొత్త పేట చీఫ్ బ్యూరో మార్చి 27నంది పత్రిక** రావులపాలెంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే ముఖ్యోద్దేశంగా శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు డి.ఎస్.పి సుంకర మురళీమోహన్, హైవే పిడి బి కృష్ణమూర్తి, ఆర్ అండ్ బి డి ఈ రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎమ్మార్వో ముక్తేశ్వరరావు మరియు రావులపాలెం పంచాయతీ సెక్రటరీ దుర్గాప్రసాద్ తదితర అధికార బృందంతో రావులపాలెం ఎంపీడీఓ కార్యాలయం వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలన్నారు. రహదారి ఆక్రమణలను తొలగించాలన్నారు. సర్వీస్ రోడ్లను వెడల్పు చేసి, డ్రెయిన్లు నిర్మించి సౌకర్యవంతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆర్టీసీ బస్టాండ్ ను కూడా తరలించాల్సి ఉందన్నారు. ప్రమాదాల నివారణకు తగిన విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం రహదారి ఆక్రమణలను అధికారులతో కల్సి పరిశీలించారు.ఈ ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి,గుత్తుల రాంబాబు,చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి బాలాజీ,కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చల్లగిరిగెల, అగ్రహారం లో రామస్వామి కళ్యాణ మహోత్సవం టిడిపి నేతల ఘన సత్కారం

**పోరుమామిళ్ల, మార్చి 27 (నంది పత్రిక ):**వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం చల్లగిరిగెల గ్రామంలో మరియు అగ్రహారంలో కూడా శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వైభవంగా రామస్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ ప్రత్యేక వేడుకకు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి, కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, రోడ్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు తదితర ప్రముఖులు హాజరై, భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించారు.

ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఘన స్వాగతం పలికి, పూర్ణకుంభ పూజలు, శాస్త్రోక్త పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో ప్రధాన అతిథులను ఘనంగా సత్కరించడం జరిగింది.రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, చల్లగిరిగెల గ్రామంలోని శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ సమేత ఈ ఆలయం వేల సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగి ఉందని, కలియుగ ఆరంభంలో పాండవుల మనవడు జనమేజయ మహారాజు ప్రతిష్ఠించిన పవిత్ర క్షేత్రం అని వివరించారు. ఆయన ఈ ఆలయానికి దక్షిణ ముఖద్వారం ఉండటం విశేషమైన ప్రత్యేకత అని గుర్తుచేశారు.కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు, స్థానికులు ఈ ఘన వేడుకను సందర్శించి, ఆలయ ప్రసాదాలను స్వీకరించి, ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ వెంకట కృష్ణయ్య, తిరుపతి చిన్న వీరయ్య, కశం గురయ్యా, బద్వేల్ నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆలయ పరిరక్షణ, భక్తుల మనోభావాల పరిరక్షణలో తమ ఉత్సాహాన్ని ప్రదర్శించారు ఈ మహోత్సవం ద్వారా చల్లగిరిగెల, అగ్రహారం గ్రామంలో భక్తి, సాంప్రదాయ పట్ల స్థానికుల గౌరవాన్ని, ఆలయ ప్రాచీన చరిత్రను, మరియు ప్రాంతీయ రాజకీయ నాయకుల ప్రాముఖ్యతను ఒకే వేదికపై ప్రతిబింబించిందని చెప్పవచ్చు.



# ఘనంగా శ్రీరామనవమి పండుగ

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 27 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా శ్రీ సీతారాముల వారి ఉత్సవమూర్తులను యాలకులతో తయారుచేసిన మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ఆలయ వేద పండితులు బాలసుబ్రమణ్యం శర్మ మాట్లాడుతూ వేలాది యాలకులతో ఈ మాలలు తయారు చేసి శ్రీ స్వామివారికి అలంకరించడం జరిగిందన్నారు. శ్రీ స్వామి వారికి అలంకరించిన మాలలను పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు.



# బంధువులు స్నేహితులతో కలిసిఆనందంతో ఆనందంగా శ్రీరామనవమి పండగ





**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 27 నంది పత్రిక** శ్రీరామనవమిని పండుగకుమా సొంత ఊరు తుగ్గలి మండలం గుడిశ గుప్పరాళ్ళ గ్రామంలో అడుగుపెట్టగానే మనసు ఆనందంతో ఉప్పొంగిపోయింది చిన్ననాటి జ్ఞాపకాలు అన్ని ఒక్కసారిగా గుర్తొచ్చాయి అందులో శ్రీరామ నవమి పండుగ మా సొంతూరులో చాలా బాగా జరుగుతుంది గ్రామానికిగ్రామములో ఉన్న ప్రతి ఇంటి వారికి బంధువులు కన్నవాళ్ళు ఎక్కడో సుధీర ప్రాంతాలలో ఉద్యోగస్తులు తదితర వారందరూ పండుగకు మా గ్రామానికి వచ్చేస్తారు. మా గ్రామం అంతా పండుగ వాతావరణంలో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఏ ఇంట్లో చూసినా బంధువులతో ఇల్లన్నీ కళకళలాడుతూ ఉంటాయి. ఉండేది ఒక్కరోజైనా సంతోషంగా కాలక్షేపాలు నెమరేసుకుంటూసరదాగా గడిపేస్తాము అధ్యాపకులు డాక్టర్ గంగన్న అన్నారు. ఈ సందర్భంగ డా.సి.గంగన్న సమాజ సేవకులు వారి దంపతులు కలిసి పేద ముసలి అమ్మలకు 40 మందికి చీరలు చేశారు అలాగే అల్పాహారం మజ్జిగ అందజేశారు గ్రామ శివారులో ఉన్న శివాలయం నకు 5 వేల రూపాయలు విరాళం అందించాము ఈ సందర్భంగా అధ్యాపకులు డా.సి.గంగన్న మాట్లాడుతూ "ఉన్న ఊరు కన్న తల్లిదండ్రులను" మరచి పోకూడదని పెద్దలు చెప్పిన మాట, పాత జ్ఞాపకాలు,మంచి పలకరింపు, ఆ ఆనందము వేరు, వారి కన్నులలో సంతోషకరమై ఆనంద బాష్పాలు చూసి మా కళ్ళల్లో కూడా ఆనంద భాష్పాలు రాలాయి గత 10 సంవత్సరాల నుండి పండుగ రోజున దంపతులతో కలిసి అన్న వితరణ కార్యక్రమంలో సోదరుడు ఆంజనేయులు కుటుంబ సభ్యులు మరియు గ్రామపెద్దలు కలిసినారు.

పండుగ అయిపోయింది తిరిగి సొంతూరు ను వదిలి రావాలంటే ఒకపక్క బాధ మరోపక్క ఉద్యోగ ధర్మము సరే వీలుంటే అప్పుడు కలుద్దాములే అంటూ బంధువులకు స్నేహితులకు అందరికీ టాటా బాయ్ బాయ్ అని చెబుతూ తిరుగు ప్రయాణం అయ్యాము.





# పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలి.

## ఏ.పి సి.పి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్.

గత 21 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాలుగు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు పెన్షన్ లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యపై గత ప్రభుత్వం హామీ ఇచ్చి నిర్లక్ష్యం వహించిందన్నారు, కనీసం ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ఐనా దృష్టి సారించి ఉద్యోగులకు జీవన్మరణ సమస్య ఐన ఈ సమస్యను పరిష్కరించాలని, లక్షలాది మంది సిపిఎస్ ఉద్యోగుల కళ్ళలో ఆనందం నింపాలని ప్రభుత్వ పెద్దలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ జూరా ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ విజ్ఞప్తి చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కనీసం వృద్ధులకు ఇచ్చే సామాజిక పెన్షన్ల లో సగం కూడా 30 నుండి 40 ఏళ్ల పాటు సర్వీస్ చేసిన ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ ఇవ్వకపోవడం అత్యంత బాధాకరమని, సిపిఎస్ రద్దు చేయాలని ఒక వైపు పోరాటాలు చేస్తుంటే అంతకంటే నష్టం చేకూర్చే విధంగా జిపిఎస్ పేరుతో యుపిఎస్ పేరుతో మభ్య పెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, త్రిపుర వంటి రాష్ట్రాలు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించిందని చీర్ల కిరణ్ తెలిపారు. 57 గవర్నమెంట్ మెమో ప్రకారం 2003లో ఎంపిక అయిన వాళ్లకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం పాత పెన్షన్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి దాదాపు రెండు సంవత్సరములు పూర్తయినప్పటికీ సిపిఎస్ రద్దు పై ఉద్యోగులతో కనీసం చర్చలు జరపడం గాని, స్పష్టమైన హామీ ఇవ్వడం గాని జరగలేదన్నారు. "ఐ.ఆర్, పిఆర్సి, డిఏ," ల ఊసే లేదని పై సమస్యలపై ప్రశ్నిస్తుంటే ఉద్యోగ సంఘాల నాయకులపై సమస్యలు సృష్టించి ఉద్యోగ, ఉపాధ్యాయులను మానసికంగా బాధపెడుతున్నారని చీర్ల కిరణ్ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గతంలో చేసిన పోరాటాల ఫలితంగా 2017 లో ముఖ్యమంత్రిగా ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు గారు పెద్ద మనస్సుతో సిపిఎస్ లో ఉన్న నాలుగు +ూ లలో రెండు +ూ లు అనగా మరణించిన సిపిఎస్ ఉద్యోగి కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన, డెత్ గ్రాట్యుటీ ని మంజూరు చేస్తూ రెండు +ూ లను రద్దు చేయడం జరిగిందని, తద్వారా కనీసం చనిపోయిన సిపిఎస్ ఉద్యోగులకైనా ఊరట కలిగిందని, అంటే పెన్షన్ కావాలంటే మనిషి చనిపోవాలా అని వాపోయారు. మిలిగి ఉన్న రెండు +ూ లు అనగా సర్వీస్ పెన్షన్, రిటైర్మెంట్ గ్రాట్యుటీ +ూ లను కూడా మంజూరు చేసి ఈ సిపిఎస్ ను పూర్తిగా రద్దు చేయాలని చీర్ల కిరణ్ కోరారు. సిపిఎస్ ఉద్యోగుల పై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఉద్యోగులకు ఇవ్వాల్సిన "ఐ.ఆర్, డి ఏ", బకాయిలు తక్షణమే విడుదల చేయాలని, పి.ఆర్.సి ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 'మే' డే సందర్భంగా 'మే' 1వ తేదిన కడప లో "మహా సంకల్ప గర్జన" కార్యక్రమం చేపడుతున్నట్టు, పెద్ద ఎత్తున నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ఉద్యోగులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని చీర్ల కిరణ్ పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో "మహా సంకల్ప గర్జన" పోస్టర్లను ఉద్యోగులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ జూరా ఎంప్లాయిస్ అసోసియేషన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయచంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నక్క రామచంద్ర, పాషా మొహమ్మద్, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.







# సేంద్రియ ఎరువుల పథకంపై నిలదీసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు.



సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించి, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్' పథకం అమలు తీరుపై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు లోక్‌సభలో కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించారు.

శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ.. పథకానికి కేటాయించిన నిధులు భారీగా మూలన పడటం పై ఆందోళన వ్యక్తం చేశారు. "2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్టాండింగ్ కమిటీ నివేదిక ప్రకారం.. ఈ పథకానికి కేటాయించిన నిధుల్లో ఏకంగా 59.57 శాతం నిధులు నిరుపయోగంగా ఉన్నాయి. నిధులున్నా వినియోగంలో ఇంత వెనుకబాటు ఎందుకు?" అని ఎంపీ ప్రశ్నించారు. ఈ నిధుల వినియోగాన్ని మెరుగుపరిచేందుకు, పథకం క్షేత్రస్థాయిలోకి వెళ్లేలా చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటో స్పష్టం చేయాలని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా స్పందిస్తూ.. పథకం అమలులో రాష్ట్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. "రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులతో మేము నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. కేటాయించిన నిధులను నిర్ణీత సమయంలోగా వినియోగించి, రైతులకు మేలు జరిగేలా చూడాలని వారిని కోరుతున్నాం. సేంద్రియ విప్లవంలో రైతులు భాగస్వాములు కావడమే మా లక్ష్యం" అని సమాధానమిచ్చారు.

# శ్రీ కోదండరామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం మూలవర్లకు అభిషేకం చేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఊంజల్ మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారి మఠం నుండి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొని విమాన ప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవర్లకు సమర్పించారు. ఆ తరువాత శ్రీరామ జన్మపురాణం, ఆస్థానం నిర్వహించారు.రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీరామచంద్రమూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఇరాన్‌తో యుద్ధం వేళ కీలక పరిణామం.. ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ ఈ-మెయిల్ హ్యాక్



అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ వ్యక్తిగత ఈ-మెయిల్‌ను హ్యాక్ చేసినట్లు హ్యాకర్ల బృందం హండాలా టీమ్ ప్రకటించుకుంది. కాష్ పటేల్‌కు చెందిన ఫొటోలు, పలు ఫైళ్లను ఇంటర్నెట్‌లో పోస్టు చేసింది. హ్యాకింగ్‌కు గురైన బాధితుల జాబితాలో, ఇకమీదట కాష్ పటేల్ పేరు కూడా ఉంటుందని పేర్కొంది. ఈ సైబర్ నేరగాళ్లకు ఇరాన్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎఫ్‌బీఐ డైరెక్టర్ ఈ-మెయిల్ హ్యాక్ అయిన విషయాన్ని అమెరికా న్యాయశాఖకు అధికారి ఒకరు ధృవీకరించారు. దీనిపై ఎఫ్‌బీఐ అధికారికంగా స్పందించవలసి ఉంది. హండాలా టీమ్‌కు పాలస్తీనా అనుకూల హ్యాకర్లుగా పేరు ఉంది. ఈ హండాలా బృందాన్ని ఇరాన్ ప్రభుత్వ సైబర్ నిఘా విభాగం ఉపయోగించుకుంటోందనే వాదనలు ఉన్నాయి. కొద్దిరోజుల క్రితం మిచిగాన్‌కు చెందిన సంస్థను హ్యాక్ చేసినట్లు కూడా హండాలా టీమ్ ప్రకటించుకుంది.

# మానవత్వానికి మారుపేరు సీఐ విజయలక్ష్మి:

## గర్భిణీ స్త్రీకి రూ. 30 వేల ఆర్థిక సాయం



**కడప (బ్రహ్మంగారిమఠం )బ్యూరో చీఫ్ మార్చి 27 నంది పత్రిక** నేటి యాంత్రిక జీవనంలో తోటి మనిషి కష్టాన్ని చూసి స్పందించే గుణం మృగ్యమైపోతున్న తరుణంలో, "నేనున్నానంటూ" ముందుకొచ్చి తన ఉదారతను చాటుకున్నారు సీఐ విజయలక్ష్మి . పోలీసు యూనిఫాంలో ఉన్నా, తన గుండె నిండా నిండిన మానవత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు. సి.ఐ. శ్రీ విజయలక్ష్మి . బ్రహ్మంగారిమఠం మండలంలోని నరసన్నపల్లె గ్రామానికి చెందిన సోమిరెడ్డిపల్లె చెందిన మీడియాజగన్ టీవీ రిపోర్టర్ సతీమణి రేణుక ప్రస్తుతం 9 నెలల నిండు గర్భిణీ. ప్రసవ సమయం ఆసన్నమవుతున్న వేళ, ఆ కుటుంబం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక ఇబ్బందులను తెలుసుకున్న సి ఐ విజయలక్ష్మి తక్షణమే స్పందించారు. డెలివరీ ఖర్చుల నిమిత్తం ఏకంగా 30 వేల రూపాయల భారీ ఆర్థిక సాయాన్ని అందజేసి, ఆ పేద కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజ సేవలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే అసలైన సంతృప్తి ఉందని పేర్కొన్నారు. ఒక నిండు గర్భిణీ కన్నీరు తుడిచి, పుట్టబోయే బిడ్డకు భరోసానిచ్చిన ఆమె ఉదారతపై మండల వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఇలాంటి గొప్ప మనసున్నవ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని స్థానికులు కొనియాడుతున్నారు. డబ్బు ఉండటం గొప్ప కాదు.. దాన్ని తోటివారి కష్టానికి ఖర్చు చేసే 'గుణం' ఉండటం అదృష్టం. సీఐ కేవలం డబ్బు ఇవ్వడం లేదు.. ఒక నిండు ప్రాణానికి భరోసానిచ్చారు. స్వార్థం రాజ్యమేలుతున్న వేళ ఆమె ఒక వెలుగు కిరణంలా, ఆపదలో అండగా నిలిచే ఒక నిజమైన ఆపద్బాంధవురాలిలా నిలిచారు. పది మందికి సాయం చేయాలనే తపన ఉన్న ఒక అరుదైన వ్యక్తిత్వం ఆమెది. సీఐ విజయలక్ష్మి చేసిన ఈ నిస్వార్థ సేవకు మనం ఇచ్చే అతిపెద్ద గౌరవం.. ఈ వార్త చదువుతున్న ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా ఆమెకు అభినందనలు తెలపడమే. శభాష్ లిసీఐ విజయలక్ష్మి మీ సేవా ప్రస్థానం ఇలాగే కొనసాగాలి.. మీ అడుగుజాడల్లో మరికొందరు నడవాలి!

# మండలంలో వైభవంగా సీతారాముల కళ్యాణం



**మహానంది మార్చి 27 (నంది పత్రిక):-** మహానంది మండలం తిమ్మాపురం, అబ్బీపురం గ్రామాల్లో శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.సీతారాముల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి,విశేష పూజలు నిర్వహించారు.పురోహితులు కళ్యాణ దాతలచే గణపతి పూజ,పుణ్యాహవాచనం,కంకణ ధారణ,జిలకర బెల్లం,మాంగళ్యధారణ,ముత్యాల తలంబ్రాలు కళ్యాణ క్రతువులు నిర్వహించారు.గ్రామ ప్రజలు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.అనంతరం సాయంత్రం నూతన వధూవరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి నేత్రపర్వంగా గ్రామోత్సవం నిర్వహించారు.భక్తులు కాయ కర్పూరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మరియు మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.రామాలయాల్లో కొలువైన శ్రీ సీతా సమేత కోదండ రామ లక్ష్మణ,హనుమంత రాములవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి వాఖ్యలు సిగ్గుచేటు.

## పిల్లలకు క్షమాపణలు చెప్పాలి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 27 నంది పత్రిక** గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆళ్లగడ్డ మండల్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ వాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమానవీయం. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు "మిథ్య" అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం. భారతదేశంలో 84% మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని "గాడిద గుడ్డు" అని సంబోధించడం ఆకలిని కించపరచడం. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని "బిచ్చం" అని పిలవడం సిగ్గుచేటు. గరికపాటి వ్యాఖ్యలు కనీస "విజ్ఞత లేనివి". ఏనాడయిన కార్పోరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటు పేద పిల్లలకు అందించే భోజనంపై విషం కక్కటం దుర్మార్గం. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. పిల్లలను అవమానించిన గిరికపాటి నరసింహారవు క్షమాపణలు చెప్పాలి.



# ఆందోళనకరంగా ద్రవ్యోల్బణం

పశ్చిమాసియా సంక్షోభం, ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు.. ఇలా అనేక అంశాలు దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ధరల పెరుగుదల, చమురు అలభ్యత, రూపాయి మారకం విలువ పెరగడం వెరసి భారత జిడిపిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ద్రవ్యోల్బణానికి కూడా కారణమవుతోంది. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు ఇప్పట్లో సద్దుమణిగేలా లేవు. దీంతో ఇధంన లభ్యత ఎలా ఉంటుందో తెలియదు. ధరలు పెరగడం మాట ఎలా ఉన్నా అభ్యత అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ట్రంప్, ఇరా÷– పట్టుదలతో ఈ సంక్షోభం ఇప్పట్లో చల్లారేలా లేదు. ఈ ఏడాదికిగాను దేశ జీడీపీ వృద్ధి అంచనాలను అమెరికా బహుళజాతి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం గోల్డ్‌మన్ సాచ్స్ మరోసారి తగ్గించింది. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంటున్న విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ ఉత్పత్తికి బ్రేకులుపడ్డాయి. భారత ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. మిడిల్ ఈస్ట్ నుంచి పెద్ద ఎత్తునే వస్తున్నది. గత నెల 28 నుంచి ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించాయి. అప్పట్నుంచి గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అమెరికాకు మద్దతిస్తున్నారని పొరుగు దేశాలైన కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఇరాక్‌లపై ఇరాన్ దాడులు చేస్తున్నది. ఆయా దేశాల్లోని చమురు, గ్యాస్ క్షేత్రాలనే లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తున్నది. దీంతో క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పత్తి నిలిచిపోయింది. పైగా మిడిల్ ఈస్ట్ నుంచి భారత్, చైనా సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హొర్ముజ్ జలసంధిని కూడా ఇరాన్ మూసేసింది. ఈ పరిణామం ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో ఆయా పెట్రో ఉత్పత్తుల ధరలూ పెరిగాయి. గ్యాస్ కొరత కూడా కనిపిస్తుండగా, దేశవ్యాప్తంగా చాలా హోటళ్లు, ఇతర గ్యాస్ ఆధారిత వ్యాపారాలు, పరిశ్రమలు మూతబడుతున్నదీ చూస్తూనే ఉన్నాం. ఎరువుల తయారీ కుంటుబడి వ్యవసాయ రంగం సైతం ప్రభావితం అవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి దేశ ఆర్థిక వృద్ధిరేటు 5.9 శాతాన్ని మించి ఉండబోదని గోల్డ్‌మన్ సాచ్స్ తాజాగా అభిప్రాయపడింది. 2026లో దేశ జీడీపీ వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని గతంలో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. అయితే ఈ నెల 13న దీన్ని 6.5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు 5.9 శాతానికి కుదించింది. కేవలం 11 రోజుల్లోనే అర శాతానికి పైగా కోత పెట్టడం గమనార్హం. దీని వెనుక మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలే కారణంగా ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఇక రవాణా రంగంపైనా భారం పడుతుండగా.. పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లతో ఆయా వస్తూత్పత్తులన్నింటి ధరలూ ఎగబాకి ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. ఇది మరింత ముదిరితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాబోయే ద్రవ్య సమీక్షల్లో కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించే అవకాశాలు లేకపోలేదు. దీంతో వడ్డీరేట్లు పెరుగడం ఖాయమనే మెజారిటీ విశ్లేషకులు అంటున్నారు. అదే జరిగితే రుణ లభ్యత క్షీణించి అన్ని రంగాల్లో కార్యకలాపాలు మందగిస్తాయి. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావితమవుతుందని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ముడి చమురు దిగుమతుల్లో ఏర్పడిన అంతరాయం.. దేశంలో అన్నింటి ధరల్ని ఎగదోయ గలదని గోల్డ్‌మన్ సాచ్స్ హెచ్చరిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ద్రవ్యోల్బణం 4.6 శాతానికి పెరుగవచ్చని అంచనా వేస్తున్నది. గతంలో ఇది 3.9 శాతంగానే ఉండటం గమనార్హం. కాగా, హర్ముజ్ జలసంధిలో వచ్చే నెల ప్రథమార్ధం వరకు పరిస్థితులు ఇలాగే ఉంటాయన్న అభిప్రాయాన్ని గోల్డ్‌మన్ సాచ్స్ వెలిబుచ్చుతున్నది.

దీంతో భారత్ జీడీపీ అంచనాలు ఇంకా తగ్గిపోయినా ఆశ్చర్యం లేదన్న సంకేతాలు వస్తున్నాయి. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలో కదలాడుతున్నది. దీంతో ఈ ఒత్తిడి ఆర్బీఐపై తప్పక ఉంటుందని, అందుకే రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు పెరిగే వీలున్నదని గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రూపీ వాల్యూ దాదాపు 4 శాతం పతనమైంది. సోమవారం తొలిసారి 94 మార్కునూ దాటేసింది. నిజానికి గత ఏడాది మొత్తంగా 4.7 శాతం పతనం నమోదైంది. కానీ ఈ 3 నెలల్లోనే ఇంచుమించుగా అంతటి నష్టాలు వాటిల్లాయి. రూపాయి విలువ పడిపోయినకొద్దీ దేశంలోకి వచ్చే దిగుమతులు ఖరీదవుతాయి. చివరకు ఈ భారం వినియోగ దారులపైనే పడుతుంది. ఇక దేశీయ కరెంట్ ఖాతా లోటు జీడీపీలో ఈ సంవత్సరం 2 శాతానికి పెరుగవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీ రుణ భారం పెరుగు తుందని, డాలర్ నిల్వలు పడిపోయే వీలుందని అంటున్నది. దీనికితోడు రూపాయి కనిష్ట స్థాయికి పడిపోతోంది. మారకం విలువ పడిపోవడం వివిధ రంగాలపై ప్రభావం చూపుతోంది. దీంతో రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం మరింత ఆందోళనకరంగా ఉండనుంది.

## దేవాదులపంపు హౌస్ ను పరిశీలించిన జలశక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి.



హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ తోపాటు ధర్మసాగర్ లోని రిజర్వాయర్, సౌత్ మెయిన్ కెనాల్ ను కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి ఎల్ కాంతారావు శుక్రవారం సందర్శించారు. దేవన్నపేట పంప్ హౌస్, ధర్మసాగర్ సౌత్ మెయిన్ కెనాల్ వివరాలను అధికారులు కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి కి వివరించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి వి ఎల్ కాంతారావు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్ అండ్ అర్ కమిషనర్ శివకుమార్ నాయుడు, కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ సీనియర్ జాయింట్ కమిషనర్ కుల్దీప్ సింగ్, సిడబ్ల్యుసి డైరెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇఎన్సీ జనరల్ రమేష్ బాబు, చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఇరిగేషన్ ఎస్ ఈ రాం ప్రసాద్, ఈఈలు సీతారాం,మంగీలాల్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, జిల్లా సాగునీటిపారుదల శాఖ అధికారి రామ్మోహన్, మెగా ప్రాజెక్టు మేనేజర్ తిరుపతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో భారీ స్థాయిలో చమురు తెట్టు

### సముద్ర జీవులపై తీవ్ర ప్రభావం

గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో 600 కి.మీ మేర భారీ స్థాయిలో చమురు తెట్టు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. చమురు తెట్టు విస్తరించి సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు మెక్సికో అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఏడు ప్రకృతి సంరక్షణ ప్రాంతాలతో సహా సముద్రంలోని జీవరాశులపై పెను ప్రభావం పడిందన్నారు. రెండు సహజ చమురు ఊటలు, ఓ చమురు నౌక సముద్రంలో బోల్తాపడడం వల్ల ఈ ముప్పు సంభవించిందన్నారు. కొన్ని నెలల క్రితం భారీ వర్షాలు, వరదల కారణంగా మెక్సికోలోని వెరాక్రూజ్ ప్రాంతంలో సహజంగా చమురు బయటకు వచ్చే పైప్‌లైన్ దెబ్బతింది. దీంతో లీకైన చమురు నదుల ద్వారా సముద్రంలోకి చేరి, సుమారు 200 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని దాటి మొత్తం 600 కిలోమీటర్ల వరకు వ్యాపించింది. అదనంగా, కాంపెచే బేలోని మరో సహజ చమురు ఊట కూడా నిరంతరం లీక్ అవుతూ కాలుష్యాన్ని మరింత పెంచుతోంది. ఇంకా ?. మూడు నెలల క్రితం సముద్రంలో ఒక చమురు నౌక మునిగిపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించింది. ఈ ఘటనల వల్ల సముద్రంలోని వందలాది చేపలు, సముద్ర తాబేళ్లు వంటి జలచరాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. అలాగే, ప్రకృతి సంరక్షణ ప్రాంతాలు, బయోస్పియర్ రిజర్వులు, జాతీయ పార్కులు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రస్తుతం కాలుష్యాన్ని నియంత్రించేందుకు అధికార సిబ్బంది శుభ్రపరిచే చర్యలు చేపడుతున్నారు.

## 30 బీహార్ సిఎంగా నితీశ్ రాజీనామా

బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చి 30న సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. అలాగే ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈనెల 16న రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. రాజ్యాంగ ప్రకారం ఒక వ్యక్తి ఒకేసారి రెండు సభల్లో పదవులు నిర్వహించరాదు. ఒక పదవిని 14 రోజుల్లోపు వదులుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బిహార్ శాసనసభ, శాసన మండలికి మార్చి 29 వరకూ విరామం ఇచ్చారు. తిరిగి ఉభయసభలు ఈనెల 30న సమావేశమవుతాయి. అదే రోజు నితీశ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనుండటం దాదాపు ఖారారైందని చెబుతున్నారు. మార్చి 16న బిహార్ నుంచి రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఖాళీ ఏర్పడగా, బిహార్, ఒడిశా, హర్యానాలోని 11 సీట్లకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. తక్కిన స్థానాలకు ఎన్నికలకు ముందే పోటీలేకుండా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, జేడీయూ అధ్యక్ష పదవికి నితీశ్ కుమార్ ఈనెల 24న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నితీశ్ మినహా ఎవరూ ఈ పదవికి నామినేషన్ వేయలేదు. లోక్‌సభ ఎన్నికలకు ముందు 2023 డిసెంబర్‌లో జేడీయూ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడంతో అప్పటి నుంచి ఆ పదవిని నితీశ్ నిర్వహిస్తున్నారు. అయితే కేం÷–దరంలో ఆయనకు కీలక మంత్రి పదవి కట్టబెట్టే అవకాశం ఉంది. ఈ కారణంగానే అతను రాజీనామా చేశారని అంటున్నారు.

## వడ్డెర సంఘాల ఏర్పాటు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

### మీడియాతో మంత్రి సవిత వెల్లడి

నూతన వ్డడెర సొసైటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి సవిత తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. వడ్డెర్లకు ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారన్నారు. వ్డడెర్ల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం సంకల్పించారని మంత్రి సవిత వెల్లడించారు. కూటమితోనే వ్డడెర్లకు ఆర్థిక, సామాజిక గుర్తింపు అని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మైనింగ్ లీజుల్లో వ్డడెర సొసైటీలకు 15 శాతం కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పండుగగా వడ్డె ఓబన్న జయంతిని నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు. మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్ల కేటాయింపు, 50 శాతం సీనరేజీ మినహాయింపు చర్యలపై వ్డడెర కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు వ్డడెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు వ్డడెర్లు పాలాభిషేకం చేశారు.

## చెరుపల్లిలో వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

అధ్యాత్మికత వెల్లివిరిసిన వేళ.. వేద మంత్రోచ్ఛారణల నడుమ మంగపేట మండల పరిధిలోని చెరుపల్లి గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామస్తులు, ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు మండల నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చారు. సీతారాముల పవిత్ర బంధాన్ని కళ్లకు కట్టినట్లుగా నిర్వహించిన ఈ క్రతువు భక్తులలో భక్తి పారవశ్యాన్ని నింపింది.

**–శోభాయమానంగా ఎదుర్కోలు ఉత్సవం**

గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, నూతన పట్టు వస్త్రాలు మరియు విశేష ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మంగళ వాయిద్యాలు, భజన కీర్తనల మధ్య స్వామివారి ఉత్సవ విగ్రహాలను కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. పెళ్లి కుమారుడి తరపు వారు, పెళ్లి కుమార్తె తరపు వారు పరస్పరం ఎదురుపడి జరుపుకున్న ఎదుర్కోలు ఉత్సవం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు చేసిన కోలాట ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి.

**–లోక కల్యాణార్థం.. జీలకర్ర బెల్లం**

వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ ఘట్టాలను నిర్వహించారు. సీతమ్మ వారు, రామచంద్రమూర్తుల శిరస్సుపై ముత్యాల తలంబ్రాలు పోసే ఘట్టంలో భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో చెరుపల్లి పురవీధులు మారుమోగాయి. లోక కల్యాణం కోసం, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ పురోహితులు ఈ క్రతువును దిగ్విజయంగా పూర్తి చేశారు. స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించిన భక్తులు పులకించిపోయారు.

**–భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ**

కళ్యాణ వేడుక అనంతరం భక్తులకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులకు రుచికరమైన ప్రసాదాన్ని వడ్డించి ఆతిథ్యాన్ని చాటుకున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు మజ్జిగ మరియు చల్లని తాగునీరు పంపిణీ చేశారు . ఈ వేడుకలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

**–పల్లె ముంగిట భక్తి పారవశ్యం**

?గ్రామం మొత్తం రామనామ స్మరణతో పులకించిపోయింది. ప్రతి ఇంటి ముంగిటా రంగురంగుల ముగ్గులు, మామిడి ఆకుల తోరణాలతో గ్రామం కొత్త పెళ్లికూతురిలా ముస్తాబైంది. స్థానిక మహిళలు మంగళ హారతులతో స్వామివారికి స్వాగతం పలికారు.

**–నిరంతర భజనలు – సాంస్కృతిక సందడి**

కళ్యాణ వేదిక వద్ద స్థానిక భజన బృందాలు ఆలపించిన కీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.రామాయణ ఘట్టాల ప్రవచనాలు ఆధ్యాత్మిక పరిమళాన్ని వెదజల్లాయి. పండుగ వాతావరణం ఉట్టిపడేలా గ్రామ కమిటీ సభ్యులు చేసిన ఏర్పాట్లు ఈ మహోత్సవాన్ని విజయవంతం చేశాయి.



## శ్రీరామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ దంపతులు.



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండలో భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్పిడీసీఎల్ సిఎండీ వరుణ్ రెడ్డితో కలిసి రెవెన్యూ కాలనీలోని శ్రీరామాలయాన్ని సందర్శించారు.ఆలయంలోశ్రీ సీతారామచంద్రస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ నిర్వహించిన ఈ పూజల్లో పాల్గొన్న కలెక్టర్ దంపతులు, ప్రజల సంక్షేమం, శాంతి, సౌభ్రాతృత్వం కోసం దేవుడిని ప్రార్థించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగ మనకు ధర్మం, న్యాయం, సత్యనిష్ఠ వంటి విలువలను గుర్తుచేస్తుందని అన్నారు. భగవాన్ శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత, సౌహార్దత పెంపొందించుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ఆలయానికి భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛత, భద్రత, తాగునీటి వంటి సౌకర్యాలను సమకూర్చినట్లు వివరించారు.భక్తులు భక్తి భావంతో, క్రమశిక్షణతో పూజల్లో పాల్గొని పండుగను ఆధ్యాత్మికంగా జరుపుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లికాంబ మనోవికాస కేంద్రంలో శ్రీరామ నవమి వేడుకలు.

బాలసముద్రంలో మల్లికాంబ మనోవికాస కేంద్రంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మానసిక దివ్యాంగులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అన్నదానం కార్యక్రమంలో భాగంగా భోజనాలను వడ్డించారు. దివ్యాంగులతో స్నేహపూర్వకంగా మెలిగి, వారికి ధైర్యం,ఆత్మవిశ్వాసం నింపేలా మాట్లాడారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ గారు మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా మానసిక దివ్యాంగుల సంరక్షణ, వారి అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని, అలాగే పండుగల సందర్భాల్లో అనాథలు, దివ్యాంగులు, అవసరమైన వారికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొంటూ, శ్రీరామ నవమి సందేశం అయిన ధర్మం, న్యాయం, సేవా భావాన్ని జీవితంలో ఆచరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామలీల, సిబ్బంది,స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com